https://www.telugudesam.org



# చైతన్యరథం



Voice of the leader





# ఉక్కు మనదే.. హక్కూ మనదే



# నా జీవన లక్ష్యం రాష్ట్ర హితమే!

చైతన్యరథం

# జగన్ తాగేది.. జనం రక్తం!!

**జగన్‌రెడ్డిని చూస్తే కటింగ్ మాస్టర్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తొస్తున్నాడు. బ్లూ బటన్ నొక్కి రూ.10 అకౌంట్లలో వేసే జగన్.. అదే చేత్తో రెడ్ బటన్ నొక్కి వంద రూపాయలు గుంజేస్తున్నాడు. అందుకే చెప్తున్నా -ఉత్తరాంధ్ర అంటే విప్లవం. శ్రీకాకుళం అంటే సింహం. మీరంతా -వైసీపీ దురాగత పాలనపై రగులుతున్న సింహాల్లా కన్పిస్తున్నారు. మీ సింహగర్జనకు రెండు నెలల్లో తాడేపల్లి గేట్లు పెటిల్లున బద్దలవటం ఖాయం. కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ లోకేష్**

- బైబై జగన్ ఇక జైలుకే..
- సంక్షేమం అంటేనే తెలుగుదేశం
- అధికారంలోకి వచ్చేది మనమే
- ఉక్కు మన హక్కు.. ఎక్కడికీ పోదు
- సూపర్ సిక్స్‌ని జనంలోకి తీసుకెళ్లండి
- ప్రగతిశీల భవిష్యత్‌కు నేను పూచీ
- నరసన్నపేట శంఖారావంలో లోకేష్



నరసన్నపేట (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తాగేది జనం రక్తం. మద్యాన్ని నిషేధించి ఓట్లడుగుతానన్న జగన్, అదే మద్యంతో వందలాది ప్రాణాలు తీశాడు. ప్రజారోగ్యాన్ని ఛిద్రం చేశాడు. క్వార్టర్‌పై 25 రూపాయలు జే-ట్యాక్స్ కట్టించుకుంటున్నాడు. నాసిరకం మద్యంతో ఏటా 9వేలకోట్లు చొప్పున ఐదేళ్లలో 45వేల కోట్లు మింగేశాడు. మద్యం తయారు చేసేదీ జగనే. అమ్మేది జగన్‌రెడ్డేనని తెలుగుదేశం యువనేత నారా లోకేష్ తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. జగన్‌రెడ్డిని చూస్తే కటింగ్ మాస్టర్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తొస్తాడని, బ్లూ బటన్ నొక్కి రూ.10అకౌంట్లలో వేసే జగన్.. అదే చేత్తో రెడ్ బటన్ నొక్కి వంద రూపాయలు లాగేస్తున్నాడని దుయ్యబట్టారు. వైసీపీ పాలనా వైఫల్యాలను ఎండగట్టేందుకు 'శంఖారావానికి' శ్రీకారం చుట్టిన లోకేష్, సోమవారం నరసన్నపేట సభలో అశేష జనాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 'ఎత్తిన జెండా దించకుండా కాపు కాస్తున్న పసుపు సైన్యానికి నా నమస్కారాలు..' అంటూ మొదలైన లోకేష్ ప్రసంగం..వచ్చేఎన్నికల్లో పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన దిశ, దశను నిర్దేశించేదిగా సాగింది. 'ఉత్తరాంధ్ర అంటే విప్లవం. శ్రీకాకుళం అంటే సింహం. మీరంతా సింహాల్లా కన్పిస్తున్నారు. గర్జించే ఈ సింహాలు.. రెండు నెలల్లో తాడేపల్లి గేట్లు పగులకొట్టడం ఖాయం' అంటూ పార్టీ శ్రేణుల్ని ఉత్సాహపర్చారు.

## బైబై జగన్ జైలుకే..

గరిమెళ్ల సత్యనారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, యర్రనాయుడు పుట్టిన గడ్డ ఇది. అరసవిల్లి సూర్య దేవాలయం ఉన్న భూమి. ఇక్కడ మాట్లాడటం నా అదృష్టం అంటూ వినమ్రంగా నమస్కరిచి, 'జగన్ రెడ్డి పనైపోయిందని వైసీపీ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. 25 మందికి 25మంది ఎంపీలను గెలిపిస్తే హోదా తెస్తామన్నారు.వైసీపీకి 31మంది ఎంపీలనిస్తే, కేసుల మాఫీ కోసం కేంద్రం ముందు మెడ వంచడం తప్ప ఏం చేశారు?' యువనేత నిలదీశారు. జగన్‌రెడ్డికి వైకాపా ఎంపీలే ముఖం చాటేస్తున్నారు. జగన్ ఢిల్లీ వెళ్తే 31 మందిలో ఆరుగురే వెంటున్నారు. వారూ బైబై జగన్ అని చెప్పే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఒక్క సొంత పార్టీ నేతలే కాదు, ఉద్యోగ, వ్యాపార, పారిశ్రామిక, ప్రజావర్గాలు.. ఇలా అన్ని వర్గాలూ 'బైబై జగన్' అంటున్నారని జగన్ పాలనను దుమ్మెత్తి పోశారు. వారంరోజుల్లో సీపీఎస్ రద్దుచేస్తానని చెప్పిన జగన్, ఉద్యోగులను మాయచేసే జీపీఎస్ తేవడంతో ఉద్యోగ వర్గాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయన్నారు. రాజకీయాల్లో జగన్ కొత్త పథకం తెచ్చాడని, ఆ పథకమే ఎమ్మెల్యేల ట్రాన్స్‌ఫర్ అన్నారు. ఒకరింట్లో చెత్త ఇంకోచోట బంగారమవుతుందా? ఇక్కడ పనికి రాని ప్రజాప్రతినిధి పక్క నియోజకవర్గంలో ఎలా పనికొస్తాడు. ప్రజాప్రతినిధుల ట్రాన్స్‌ఫర్‌కు సిద్ధమైన పడే జగన్ ఓటమి ఒప్పుకున్నాడని లోకేష్ వ్యాఖ్యానించారు. బాబాయ్‌ని చంపిందెవరు? పిన్ని తాళిబొట్టు తెంపిందెవరు? అని ప్రశ్నిస్తూ.. ఇదీ జగనాసుర రక్తచరిత్ర అంటూ దునుమాడారు. ఎన్నికలకు ముందు హత్యా మకిలి చంద్రబాబుకు అంటించే ప్రచారం చేశారని, ఛార్జిషీటులో ఎంపీ అవినాష్‌రెడ్డి పేరు వచ్చింది, రేపోమాపో జగన్ పేరూ లిస్ట్ కెక్కుతుందన్నారు. జగన్ తమ్ముడు వైఎస్ అవినాష్ రెడ్డి వివేకాను చంపారని, రేపో మాపో జగన్‌రెడ్డీ జైలుకెళ్తారన్నారని లోకేష్ వ్యాఖ్యానించారు.

## ఉక్కు.. ఎక్కడికీ పోదు

ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్మోహన్‌రెడ్డి అని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఫల్యాలను ఎండగడుతూ, రాష్ట్రానికి ఏవిధంగా అన్యాయం చేసిందీ వివరించారు. 3రాజధానుల పేరిట విశాఖను నాశనం చేశాడు. రూ.500కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. రైల్వే జోన్‌కు భూమి కేటాయించకుండా అభివృద్ధిని అడ్డుకున్నాడు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రమాదంలో పడటానికి జగన్ రెడ్డే ముఖ్య కారకుడు. ఉత్తరాంధ్రను విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి రాసిచ్చారు. వారు ఈ ప్రాంతంమీద పడి పంది కొక్కుల్లా దోచుకుతింటున్నారు. రామతీర్థంలో శ్రీరాముడి తల తీసేస్తే ఇంత వరకు కారకులపై చర్యలు లేవు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి ఒక్కటీ పూర్తిచేయలేదు. వంశధార, తోటపల్లి, నాగావళి ప్రాజెక్టుల పెండింగ్ పనులు ఎక్కడవిఅక్కడే ఉన్నాయి.మూతబడిన చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని చెప్పి ఆఊసే ఎత్తడం లేదు. రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనంచేసి, ప్రగతి విధ్వంస కుడిగా జగన్ పేరు తెచ్చుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రుల జన్మ హక్కైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కానీయమని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని లోకేష్ భరోసానిచ్చారు. నరసన్నపేట నియోజకవర్గాన్ని రూ.1200కోట్లుతో అభివృద్ధి చేశామని, ఉద్దానం కిడ్నీ పేషంట్లకు డయాలసిస్ ఏర్పాటుచేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తుచేశారు.అన్ని గ్రామాల్లో తాగునీరు అందించేందుకు తెలుగుదేశం కృశ్రీం చేసిందని, మేం పనులు ప్రారంభిస్తే వాటిని నిలిపివేసిన దద్దమ్మ ప్రభుత్వం జగన్‌రెడ్డిదని దుయ్యబట్టారు. మన హయాంలో సీసీ రోడ్లు,బీటీ రోడ్లు వేశాం. 2019 లో ఒక్క అవకాశం పేరుతో వచ్చి నాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మాన కృష్ణదాస్‌ని భారీ మెజార్టీతో గెలిపిస్తే -నియోజకవర్గానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేశారా? అని నిలదీశారు. ఆయన పేరులో ధర్మాన ఉందిగానీ.. చేసే పనులన్నీ అధర్మమేనని ఎద్దేవా చేశారు. అంగన్‌వాడీ పోస్టులు, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కూడా అడ్డగోలుగా అమ్ముకుంటున్నారని, సొంత పార్టీ కార్యకర్తలపైనే తిరిగి కేసులు పెట్టడం చూస్తుంటే.. జగన్ దుర్మార్గపు పోకడలు అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జా చేయాలనే ఆలోచన తప్ప ఏనాడూ నియోజకవర్గం గురించి వైసీపీ ఆలోచించిన పాపాన పోలేదన్నారు.

### అధికారంలోకి వచ్చేది మనమే..

3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు, నాడి తెలుసుకున్న అనుభవంతో చెప్తున్నా. ఎటువంటి ధోకా లేదు. అధికారంలోకి వచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని లోకేష్ బలంగా ఉద్ఘాటిం చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తూ.. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యో గాలిస్తామన్నారు. ఉద్యోగాలు వచ్చేవరకు నిరుద్యోగు లకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రామిస్ చేశారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణసౌకర్యం, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం అంశాలను బలంగా ప్రజల్లోక తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.





### సంక్షేమం అంటేనే తెలుగుదేశం

కరెంట్ ఛార్జీలు,చెత్త పన్ను, ఆర్టీసీ ఛార్జీలు పెంచి జనం జేబులు గుల్ల చేస్తున్నారని, అవకాశమిస్తే ప్రజలు పీల్చే గాలిపైనా పన్ను వేయగల దుర్మార్గుడు జగన్‌రెడ్డి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి వైసీపీ ప్రజలను పీడించిందని, అన్న క్యాంటీన్లు, డ్రిప్ ఇరిగేషన్, చంద్రన్న బీమా వంటి 100 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడం వినా.. తన హయాంలో జగన్‌రెడ్డి చేసిందేమీ లేదని యువనేత విరుచుకుపడ్డారు.

ఏపీకి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తిఅన్న ఎన్టీఆర్. ఆనాడు కిలో రూ.2కే బియ్యం ఇచ్చారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కంకణం కట్టుకున్న చంద్రబాబు దీపం కనెక్షన్లు ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని లోకేష్ గుర్తు చేశారు.తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్న జగన్- తెలుగుదేశం అధికారంలోకి వస్తే సంక్షేమ కార్యక్రమాలు నిలిపేస్తుందని వాలంటీర్ వ్యవస్థతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, కార్యకర్తలంతా ఏకోన్ముఖులై తెలుగుదేశం వస్తేను రాష్ట్రానికి సంక్షేమం, సుభిక్షం అన్న నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మార్గ దర్శనం చేశారు. అందుకు గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని, వారికంటే మెరుగైన సంక్షేమం అందిస్తా మని బలంగా ప్రచారం చేయాలని సూచించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

## వైపీఎస్‌లు..!?

[illegible]

# డ్రాక్యులా డ్రామాలు!

[illegible]



[illegible]

**టీడీపీ హయాంలో..**

[illegible]

-ప్రసాద్

## మాటకు మాట



వైకాపాలోనే బీసీలకు న్యాయం..
కీలకమైన శాఖలన్నీ వాళ్ల చేతుల్లోనే.

- మంత్రి వేణుగోపాల కృష్ణ

కామన్ మ్యాన్:



[illegible]

[illegible]

# అసమర్ధుడు.. అధర్ముడు

- నరసన్నపేటను నాశనం చేశారు
- వైసీపీ కృష్ణదాస్‌పై లోకేష్ నిప్పులు
- సూపర్ సిక్స్‌తోనే మళ్లీ ప్రగతి బాట
- చంద్రబాబు నిప్పు.. వాళ్లు తాకలేరు
- సమయంలేదు మిత్రమా.. కదలండి
- పార్టీ శ్రేణులకు లోకేష్ దిశా నిర్దేశం



నరసన్నపేట (చైతన్యరథం):ఎర్రన్నాయుడు పేరుతో పార్క్ నిర్మిస్తే జేసీబీ తీసుకెళ్లి ధ్వంసం చేసిన అధర్ముడు కృష్ణదాస్ అని యువనేత లోకేష్ మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తకు చెందిన వెంకటేశ్వరరావు షాపింగ్ కాంప్లెక్స్‌ను ఏకపక్షంగా తొలగించిన ఘనులంటూ ఎత్తిపొడిచారు. నరసన్నపేట శంఖారావ సభలో నియోజకవర్గ పరిస్థితిపై మాట్లాడుతూ-గతంలో డిప్యూటీ సీఎంగా పనిచేసినా ఆ స్థాయిలో నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని, ఒక్క రోడ్డు వేయలేదు. ఒక్క ఇల్లు కట్టలేదు. ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయని అసమర్థుడు అధర్మాన కృష్ణదాస్ అని విమర్శించారు.టీడీపీ అధికారంలోకి రాగానే బొంతు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులన్నీ పూరిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. వంశధార ప్రాజెక్టు పనులు, పెండింగ్‌లో ఉన్న ధారా పంతెన బ్రిడ్జి పనులూ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కామేశ్వరపేట వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని పెద్దలుకోరారు. ఖచ్చితంగా పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని, శ్రీముఖలింగ ఆలయాన్నీ అభివృద్ధి చేసే బాధ్యత వ్యక్తిగతంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. టీడీపీకి కార్యకర్తలే బలం. ఎంతోమంది పార్టీ మారినా కార్యకర్తలే అండగా నిలిచారు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.100కోట్లు ఇచ్చి అండగా నిలిచాం. మన పిల్లలను కూడా చదివిస్తున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని పార్టీ శ్రేణులకు భరోసానిచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మనపై ఎన్నో కేసులు పెట్టి వేధించారు. నాపైనా 22కేసులు పెట్టారు. ఎస్సీ,ఎస్టీ కేసులు, అటెంప్ట్ మర్డర్ కేసూపెట్టారు. అయినా శ్రేణులెవరూ తగ్గలేదు. మడమ తిప్పలేదు. అదీ తెలుగుదేశం ధైర్యం'అని కార్యకర్తలను లోకేష్ ఉత్తేజపర్చారు.పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించారని,స్టూల్, మైకులు లాక్కున్నారని,చీకటి జీవోలు తీసుకువచ్చారని గుర్తు చేసుకున్నారు. 'నాపై కోడిగుడ్లు వేస్తే మనవాళ్లు ఆమ్లెట్లు వేసి పంపార' ని లోకేష్ ఛలోక్తిగా అనడంతో పార్టీశ్రేణులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. చంద్రబాబుని తప్పుడు కేసుల్లో ఇరికించి అక్రమంగా అరెస్టేచేసి 53రోజులు జైల్లో పెట్టారు.తొలుత 3వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత 270కోట్లు అన్నారు. ఇప్పుడు 27కోట్లు అంటున్నారు. రేపు అదీ ఉండదు. ఎందుకంటే చంద్రబాబు ఏనాడూ అవినీతి చేయలేదు. నిప్పులా బతికారు. అవినీతి ఆరోపణలపై జగన్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. బహిరంగ చర్చకు సిద్ధమా?' అని లోకేష్ సవాల్ చేశారు.

టీడీపీ కేడర్‌ను వేధించిన వారి పేర్లు రెడ్ బుక్‌లో రాసుకున్నానని,చట్టాలను అతిక్రమించి ఎవరైతే ఇబ్బందులు పెట్టారో వారిపై జ్యుడీషియరీ ఎంక్వైరీవేసి చర్యలు తీసుకుంటామని కార్యకర్తలకు లోకేష్ హామీ ఇచ్చారు. 'ఎన్టీఆర్ రాముడు. చంద్రబాబు దేవుడు. లోకేష్ వైకాపా పాలిట చండశాసనుడు. వడ్డీ సహా చెల్లిస్తాం' అని ఆగ్రహంతో ప్రకటించారు.

చంద్రబాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను కేడర్‌కు ఇచ్చే సూపర్-6 కిట్ల ద్వారా ప్రతి గడపకు తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు 60 రోజులే సమయం ఉంది. సూపర్-6 హామీలను ఇంటింటికీ తీసుకెళ్లాలి. ఎవరి బూత్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ బాగా జరిగిందో నాకు కంప్యూటర్‌లో తెలుస్తుంది. మెరుగైన పనితీరు కనబర్చినవారికి నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇస్తా. నా చుట్టూ, పార్టీ ఆఫీసుల చుట్టు కాదు.. ప్రజల్లో తిరగాలని పార్టీ కేడర్‌ను కోరుతున్నా అన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేస్తే పవన్ మనకు అండగా నిలబడ్డారు. పవన్‌ను బోర్డర్‌లో నిలిపేశారు. అనాడే సైకోను తరిమికొట్టాలని పవనన్న పిలుపునిచ్చారు అని గుర్తు చేసుకున్నారు. హలో ఏపీ-బైబై వైసీపీ అని పవనన్న పిలుపునిచ్చారని, ఎటువంటి అపోహలకు తావులేకుండా ఇరు పార్టీల కార్యకర్తలు ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని లోకేష్ సూచించారు. పార్టీ కార్యకర్తల బాధ్యత నేను తీసుకుంటా. ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని ప్రామిస్ చేశారు.

మత్స్యకారులకు గత టీడీపీ ప్రభుత్వం ఎంతో ఆదుకుంది. సబ్సిడీ ద్వారా అన్ని అందించాం. ఆదరణ ద్వారా ఆదుకున్నాం. రెండు నెలలు ఆగితే.. నిలిచిపోయిన సంక్షేమ కార్యక్రమాలన్నీ మత్స్యకారులకు అందజేస్తాం. మత్స్యకారుల కోసం ఫిషింగ్ హార్బర్, కోల్డ్ స్టోరేజ్‌లు కడతామని హామీ ఇస్తున్నాని లోకేష్ స్పష్టం చేశారు.





## లోకేష్‌కు విన్నపాల వెల్లువ

నరసన్నపేట: నరసన్నపేట నియోజకవర్గంలో వివిధ వర్గాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మీ-సేవ నిర్వాహకులు తమ సమస్యలను విన్నవిస్తూ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము రోడ్డున పడ్డామని, మీరు అధికారంలోకి వచ్చాక తిరిగి 'మీ-సేవ'ను సమర్థంగా వినియోగించుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ దివ్యాంగ విభాగం ప్రతినిధులు తమ సమస్యలను తెలియజేస్తూ.. దివ్యాంగులకు అంత్యోదయ రైస్ కార్డుల ద్వారా నెలకు 35 కిలోల బియ్యం అందించాలని, రూ.5 లక్షలతో పక్కా గృహాలు నిర్మించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా యాదవ సాధికార సమితి సభ్యులు తమ సమస్యలు చెబుతూ.. యాదవులను బీసీ-డి నుంచి బీసీ-బికు లేదా, ప్రత్యేక కేటగిరీకి మార్చాలని, గొర్రెల కాపలాదారులు ప్రకృతి వైపరీత్యాల వల్ల చనిపోతే రూ.15 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, నిరుద్యోగులైన యాదవ యువకులకు 50 శాతం సబ్సిడీతో రుణాలు ఇప్పించాలని కోరారు. గోపాల మిత్ర పథకాన్ని పునరుద్ధరించి, గోపాల మిత్రలకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సీపీఎస్‌తో పాటు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మోసపూరిత జీపీఎస్‌ను కూడా రద్దు చేయాలని ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విన్నవించారు. అందరి సమస్యలను సావధానంగా విన్న యువనేత.. త్వరలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.



## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

### చంద్రబాబు అవకాశవాద రాజకీయాలకు రాష్ట్రం ముసుగు...
### స్వప్రయోజనాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నక్కజిత్తులు

- సాక్షి వార్త

**నిప్పులాంటి నిజం**



- తన రాజకీయ లబ్ధి కోసం జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలు గాలికొదిలేసి కేంద్రం వద్ద ఐదేళ్లుగా సాగిలాపడుతూనే ఉన్నారు. కేంద్రాన్ని నిలదీయలేని స్థితిలో ఉన్న జగన్... పార్లమెంట్ కేంద్రం తీసుకొచ్చే ప్రతి బిల్లుకు దొంగచాటుగా మద్దతు పలుకుతూ రాష్ట్రంలో మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.
- కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లు (సీఏబీ)కు మద్దతుగా లోక్‌సభతో పాటు రాజ్యసభలోని వైసీపీ ఎంపీల చేత ఓటు వేయించారు.
- అవినీతి కేసుల్లో జైల్లో ఉన్న సమయంలో... కేసుల నుంచి బయటపడేందుకు కుటుంబ సభ్యుల్ని నాడు సోనియా గాంధీ వద్దకు రాయబారం పంపలేదా?
- జైలులో ఉన్న జగన్ కోసం తన రక్తాన్ని ధారపోసిన షర్మిలను తరిమేయడం స్వప్రయోజనం కాదా? తండ్రి ఆస్తిలో న్యాయమైన వాటా అడిగిన తల్లిని, చెల్లిని పక్క రాష్ట్రాలకు పరిమితం చేయడం నిజం కాదా?
- పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, తదితర అంశాలపై మాట్లాడాల్సిన ఎంపీలు సీఎం జగన్ బాబాయ్ అయిన వివేకా హత్య కేసు నుంచి బయటపడేందుకు, ముఖ్యమంత్రి అక్రమాస్తుల కేసుల నుంచి బయటపడేందుకు తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు.
- 22 మంది లోక్‌సభ ఎంపీలు, 9 మంది రాజ్యసభ సభ్యులు కలిపి మొత్తం 31 మందితో పార్లమెంట్‌లో నాలుగవ అతిపెద్ద పార్టీగా ఉన్న వైసీపీ ఐదేళ్లలో విభజన చట్టం హామీల అమలులో కానీ, రాష్ట్రానికి కొత్తగా సాధించిన ప్రాజెక్టులు, నిధులు కానీ శూన్యం.
- ప్రత్యేకహోదాతో పాటు విభజన చట్టం ద్వారా వచ్చే ప్రాజెక్టులు నాలుగేళ్లలో సాధించలేదు. కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్ పరిస్థితి అలానే ఉంది. కేంద్ర విద్యాసంస్థల నిర్మాణానికినిధుల సాధనలో విఫలమయ్యారు. విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు కారిడార్ల అభివృద్ధి నిలిచిపోయింది. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల సాధనలో విఫలమయ్యారు.
- రూ.1,97,280 కోట్ల విలువైన 9,10 షెడ్యూల్ సంస్థల ఆస్తులను తన బినామీ ఆస్తులు కాపాడేందుకు కేసీఆర్ కు కట్టబెట్టారు. విశాఖ, విజయవాడ మెట్రో, అమరావతి రాజధానికి ర్యాపిడ్-రైల్ కనెక్టివిటీ సాధించడంలో నిర్లక్ష్యం వహించారు.

# డౌట్ లేదు.. గెలుపు మనదే

## కార్యకర్తల ఉత్సాహంపై ఎంపీ రామ్మోహన్ ధీమా

నరసన్నపేట (చైతన్యరథం): తెలుగుదేశం యువనేత నారా లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం సభల్లో కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నరసన్నపేటలో పసుపు జెండా ఎగరడం ఖాయమన్పిస్తోందని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నరసన్నపేట శంఖారావం సభలో మాట్లాడుతూ -యువగళం మన ప్రాంతానికి వస్తుందని అందరం ఎంతో ఆశతో ఎదురుచూశాం. వైసీపీ కుట్రలతో పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు కారణంగా యువగళం ఇక్కడికి రాలేకపోయింది. అందుకే -ప్రతి కార్యకర్తకూ భరోసా ఇచ్చేందుకే శంఖారావం సభతో యువనేత లోకేష్ మన ముందుకు వచ్చారు. లోకేష్ మలి యాత్రతో రాష్ట్రానికి పట్టిన తుప్పు, పీడ, శని.. వైసీపీ వైరస్ మొత్తం వదిలిపోతుంది అన్నారు. అందుకు టీడీపీ -జనసేన కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రాణాలు పణంగా పెట్టిన కార్యకర్తలు నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్నారని పార్టీ శ్రేణులను ఉత్సాహపర్చారు. 2014-19 నడుమ చంద్రబాబు రేయింబవళ్లు పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని, 180 కోట్లతో సారవకోట వద్ద లిఫ్ట్ ఇరిగేషన్, బుడితి వద్ద వాటర్ స్కీమ్ ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. టీడీపీ హయాంలో కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాం. ఆ అభివృద్ధిమీద పబ్బం గడుపుకోవడం తప్ప, తర్వాత



వచ్చిన వైకాపీ ఎమ్మెల్యే, డిప్యూటీ సిఎం ఒక్క పనీ చేపట్టలేకపోయారన్నారు. ఐదేళ్లుగా ఎక్కడవేసిన గొంగళి అక్కడేనన్న చందంగా నియోజకవర్గం తయారైందన్నారు. మనం చేపట్టిన అభివృద్ధి పనులను నిస్సిగ్గుగా రంగులు వేయడం తప్ప, ప్రస్తుత ప్రజా ప్రతినిధి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. వైసీపీ చేసిన పనల్లా -నరసన్నపేటను కబ్జాల్లో ముందువరసలో పెట్టారని, చెరువులనూ మింగేశారని దుయ్యబట్టారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ అక్రమార్కుల పరిస్థితి శంకరగిరి మాన్యాలేనన్నారు. జగన్ పాలనలో ఏపీ వాళ్లం అని చెప్పుకోవాలంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చిందని, రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితి కల్పించారన్నారు. మళ్లీ రైతురాజ్యం రావాలంటే చంద్రబాబును సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల సంక్షేమానికి పునాది వేసింది విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ అని గుర్తుచేస్తూ, మన ప్రభుత్వం వచ్చాక వారికి గతంలో మాదిరి సంక్షేమ కార్యక్రమాలన్నీ పునః ప్రారంభిద్దామని హామీ ఇచ్చారు. అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. ఇప్పుడు మన పాస్‌బుక్‌లపై జగన్ ఫొటో వేసుకుంటున్నాడని ఎద్దేవా చేస్తూ, ఆ రోజు ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడని, మళ్లీ గెలిపిస్తే ఆస్తులు నావేనని లాక్కునే ప్రమాదముందని ఎద్దేవా చేశారు. కల్తీసారా సాగి రాష్ట్రంలో 40వేలమంది అమాయక ప్రజలు బలయ్యారని చెప్తూ, నేరాల్లో ఏ1గా ఉన్న వ్యక్తి సీఎంగా ఉంటే రాష్ట్రానికి ఉనికి ఉంటుందా? అని ప్రశ్నించారు. స్పెషల్ కోర్టులు పెట్టి జగన్ లాంటి దుర్మార్గులను శిక్షించాలని పార్లమెంటులో కోరానన్నారు. యర్రన్నాయుడుకి ఎంతో ప్రీతిపాత్రమైన నియోజకవర్గం నరసన్నపేట అని అంటూ, నియోజకవర్గ అభివృద్ధికి నేను కట్టుబడి ఉంటానని రామ్మోహన్ ప్రామిస్ చేశారు. టీడీపీలో కార్యకర్తకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదు. ఎవరు కష్టపడి పనిచేస్తే వారికి నారా లోకేష్ తప్పనిసరిగా న్యాయం చేస్తారంటూ.. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే చంద్రబాబు-పవన్ కళ్యాణ్‌లకు మనమే సైన్యం కావాలని పిలుపునిచ్చారు.

## అరాచక జగన్

### శంఖారావంలో జనసేన ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్

నరసన్నపేట (చైతన్యరథం):వైసీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చామని ప్రకటించుకోవడం సిగ్గుమాలిన తనమని నరసన్నపేట జనసేన ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం పార్టీ యువనేత లోకేష్ నిర్వహించిన శంఖారావం సభలో మాట్లాడుతూ-నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే సారథ్యంలో ఒక్క సిమెంటు బస్తాతో పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. బురుజు గ్రామంలో పట్టాలు ఎక్కడ ఇచ్చారో తెలీదని దుయ్యబట్టారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలుపించుకుందామని, మరొక్కసారి దోపిడీ పాలకులకు అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. మత్స్యకారులకు డీజిల్, మరబోట్ల సబ్సిడీ ఇవ్వడం లేదని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏపీ మాదిరి అరాచకాలు లేవన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని ఎన్నుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని, అందుకు పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.











## పనికిమాలిన వైసీపీ

### శంఖారావంలో టీడీపీ ఇన్‌ఛార్జి బగ్గు

నరసన్నపేట (చైతన్యరథం): పనికిమాలిన వైసీపీని తరిమికొట్టేందుకు తెలుగుదేశం శ్రేణులు అమితోత్సాహాన్ని చూపుతున్నాయని నరసన్నపేట తెదేపా ఇన్‌ఛార్జి బగ్గు రమణమూర్తి ఉత్సాహంగా ప్రకటించారు. సైకోపాలనకు చరమగీతం పాడేందుకే యువనేత నారా లోకేష్ శంఖారావం యాత్ర తీసుకున్నారని, దీన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత మన శ్రేణులదేనన్నారు. పార్టీని విజయతీరాలకు నడిపే విజనరీ లీడర్ లోకేష్ సారథ్యంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మనం ప్రారంభించిన పనులను పూర్తిచేయలేని దౌర్భాగ్యస్థితిలో ఇక్కడి మంత్రి ఉన్నాడని ఎద్దేవా చేస్తూ.. మనం కట్టిన బ్రిడ్జిలకు ఉప ముఖ్యమంత్రి రిబ్బన్ కట్ చేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. రైతుల కష్టాలు పట్టని పనికిమాలిన సర్కారు వైసీపీ ప్రభుత్వమని, చిల్డ్రన్ పార్కును కబ్జా చేయడానికి కూడా వైసీపీ దౌర్భాగ్యులు వెనుకాడటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ హయాంలో ప్రారంభించిన పనుల ను పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వాన్ని తరిమికొట్టి, అవినీతిపరులైన పాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తాను శాసనసభ్యుడిగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధి కోసమే అధికారాన్ని ఉపయోగించానని గుర్తు చేస్తూ -రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు చంద్రన్న ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని, ఆ దిశగా ఏకోన్ముఖులై పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మైడియర్ జగన్.. డేట్, టైమ్ ఫిక్స్ చేస్కో



- శ్రీకాకుళం శంఖారావంలో లోకేష్ సవాల్
- అవినీతి ఆరోపణలపై చర్చకు సిద్ధమని హెచ్చరిక
- అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమని ధీమా
- సిక్కోలు ఆర్మీవాసులకు ప్రత్యేక కార్పొరేషన్‌కు హామీ
- సూపర్ సిక్స్‌ని హిట్ చేయాలని శ్రేణులకు పిలుపు

శ్రీకాకుళం (చైతన్యరథం): మై డియర్ జగన్, టైం, డేట్ ఫిక్స్ చెయ్. నీ అవినీతిపై, మాపై చేస్తున్న ఆరోపణలపై చర్చకు మేము సిద్ధం. నువ్వు సిద్ధమా? -అని తెలుగుదేశం యువనేత నారా లోకేష్ తీవ్ర స్వరంతో సవాల్ విసిరారు. జగన్ అన్నం తినడం మానేసి ఇసుక తినడమే పనిగా పెట్టుకున్నాడు. ట్రాక్టర్ ఇసుక 5వేలకు పెరగడానికి కారణం అదే. వైసీపీ మూక మొత్తం రాష్ట్రంలోని ఇసుకను పందికొక్కుల్లా తింటున్నారు. రోజుకు 3 కోట్లు, ఏడాదికి 1080 కోట్లు, ఐదేళ్లలో 5,400కోట్లు ఇసుక దందా సాగించిన ఘనత జగన్‌దేనని లోకేష్ విరుచుకుపడ్డారు. యువగళానికి మలి యాత్రగా మొదలైన శంఖారావంలో భాగంగా సోమవారం శ్రీకాకుళం సభలో లోకేష్ మాట్లాడారు. వైసీపీ జమానాలో -చట్టాలు ఉల్లంఘించిన వారి పేర్లు రెడ్‌బుక్‌లో రాశానని, దీనికి డిమాండ్ బాగా పెరిగిందని ఛలోక్తి విసిరారు. ఈ విషయంలో తనపై పెట్టిన చెత్త కేసులకు బెదిరేది లేదని హెచ్చరించారు. సభకు పెద్దఎత్తున హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ -ఉత్తరాంధ్ర ఊపే వేరు. ఉత్తరాంధ్ర అంటే విప్లవం. ఇప్పుడు ఆ విప్లవం మొదలైంది. సిక్కోలు సింహాల్లా కనిపిస్తున్న మిమ్మల్ని చూస్తుంటే -తాడేపల్లి కొంప గేట్లు బద్ధలయ్యే రోజులు కనుచూపుమేరలో ఉన్నట్టేనన్నారు. అరసవిల్లి సూర్య దేవాలయం ఉన్న పుణ్యభూమినుంచి ఈ సభలో మాట్లాడటం నేను చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నాని అంటూనే.. రెండు నెలలు ఓపిక పట్టండి. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక జిల్లా స్వరూపమే మార్చేద్దామని ధైర్యం చెప్పారు.

కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచారు. బస్‌ఛార్జీలు 3సార్లు పెంచారు. చెత్తపైనా పన్ను వేశారు. రేపు పీల్చే గాలిపైనా పన్నువేస్తే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని జగన్ ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోశారు. జగన్‌ను గొప్ప కటింగ్ మాస్టర్‌గా అభివర్ణిస్తూ.. అన్న క్యాంటీన్లు కట్, ప్రమాద బీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, 6 లక్షల వృద్ధులకు రావాల్సిన పెన్షన్ కట్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రన్న బీమావంటి 100 సంక్షేమ కార్యక్రమాలను జగన్‌రెడ్డి కట్ చేశాడని గుర్తు చేశారు. ప్రజల కష్టాలు తీర్చేందుకే చంద్రబాబు, పవన్ కలిసి సూపర్ సిక్స్ ప్రకటించారని, వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత క్యాడర్‌పై ఉందన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగం వచ్చేవరకూ రూ.3వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్న పార్టీ స్టాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని హామీ ఇచ్చిన వైసీపీ మాట తప్పిందని, తెలుగుదేశం వాటిని రక్షించగలదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటుపరం కానీయం, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి కాపాడతామన్నారు. వంశధార, తోటపల్లితో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, ఉత్తరాంధ్రను అభివృద్ధిని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని గుర్తుచేశారు. ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పార్టీ మనదేనన్నారు. టీడీపీ-జనసేన కార్యకర్తలు రాబోయే రెండు నెలలపాటు ప్రజల్లోకి వెళ్లి వైసీపీ అరాచకాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లాకు జగన్‌రెడ్డి 60 హామీలు ఇచ్చిన విష యాన్ని గుర్తు చేస్తూ.. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పి, ఒక్క ప్రాజెక్టునూ ముందుకు తీసుకెళ్లలేక పోయిన అసమర్థ ప్రభుత్వం వైసీపీదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశధార, తోటపల్లి ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తా మని, నాగావళి కరకట్ట పనులు స్పీడ్ చేస్తామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ -అక్కడ కనీసం తట్టమట్టి వేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర ను అభివృద్ధిని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని చెబుతూ,శ్రీకాకుళం నియోజకవర్గంలో 1200కోట్లతో అనేక అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని. రోడ్లు, నీళ్లు, టిడ్కో ఇళ్లు, పాఠశాలలు కట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా 2019లో ఎందుకు ఓడిపోయామో ప్రతి కార్యకర్త ఆలోచించాలని, చేసిన మంచిని మనం చెప్పుకోలేకపోవడమే కారణమన్నారు. ఈసారి అలాంటి పరిస్థితిలోకి వెళ్లకుండా, అందరం రెండు నెలల పాటు ప్రజల్లోకి వెళ్లి కష్టపడాలని పిలుపునిచ్చారు.

శ్రీకాకుళం నియోజకవర్గానికి ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా ఉన్నారు. ఆయన్ను సూటిగా ప్రశ్నిస్తున్నా, మీ కొడుకు ఇసుక దోపిడీ తప్ప నియోజకవర్గానికి మీరు చేసిందేమిటి? మేం ఏం అభివృద్ధి చేశామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తాం, మీరు రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? టైం, డేట్ చెప్పండి.. బహిరంగం చర్చకు సిద్ధం అని లోకేష్ సవాల్ చేశారు. మేం ఎమ్మెల్యేగా ఉంటేనే ఇన్ని చేశాం, మంత్రి ఉంటే నియోజకవర్గ రూపురేఖలు మారాలి కదా. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. ఇదేమీ మీ పనితనం అంటూ ఎద్దేవా చేశారు. సావిత్రిపురం దగ్గర 23 ఎకరాలు మంత్రి, ఆయన కుటుంబ సభ్యులు కలిపి కొట్టేసిన విషయం ప్రపంచానికి తెలుసన్నారు.

## సూపర్ సిక్స్‌ని హిట్ చేయండి

సూపర్ సిక్స్ కిట్లను క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి హిట్ చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ రెండు నెలలు మీరు ఎక్కడకు వెళ్లినా సూపర్ సిక్స్ గురించి మాట్లాడాలని సూచించారు. వైకాపాకు వాలంటీర్లు ఉంటే.. టీడీపీకి 60 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని ధైర్యం చెప్పారు. మనం కలిసి అడుగేస్తే-వైసీపీకి బాదుడే బాదుడని శ్రేణులతో కేరింతలు కొట్టించారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కోసం బాగా చేసిన వారి పేర్లు తనవద్ద ఉన్నాయని, ఎవరైతే బూత్‌లో కసిగా పనిచేస్తారో వారిని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ ఆఫీసుల చుట్టూ కాదు.. ప్రజల చుట్టూ తిరిగితే నేనే స్వయంగా వచ్చి నామినేటెడ్ పోస్టులు ఇస్తానని ప్రామిస్‌చేశారు. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టడానికి వైకాపా పేటీయం బ్యాచ్ సిద్ధంగా ఉందని,ఈవిషయంలో జాగ్రత్తగా అడుగు లేయాలన్నారు. వైసీపీ పేటీయం బ్యాచ్ పెల్లి చేయలేరుగానీ, చెడగొట్టడానికి రెడీగా ఉంటారంటూ ఎద్దేవా చేశారు. అలాంటి ఐదు రూపాయల బ్యాచ్‌లు చేసు తప్పుడు ప్రచారం నమ్మొద్దని హితవు పలికారు. సొండి కులస్తులు ఓబీసీలో చేర్చాలని అర్జీ ఇచ్చారని అంటూ.. ఓబీసీ విషయం కేంద్రంతో పోరాడాలి. అందుకు మన ఎంపీని గెలిపించాలి. మనం అనుకున్న ప్రభుత్వమే కేంద్రంలో వస్తుంది. ఈ విషయంలో తెదేపాపై నమ్మకంతో ఉండండి అని లోకేష్ హామీ ఇచ్చారు.

## అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

2024లో టీడీపీని గెలిపిస్తే అనంతలో కియా మాదిరిగా ఇక్కడ పరిశ్రమలు తీసుకువస్తామని యువనేత లోకేష్ హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో సెజ్ ఏర్పాటు చేస్తాం. ఎక్కడ చూసినా సిక్కోలు వాసులే పనిచేస్తారు. సిక్కోలు అంటే కష్టపడే మనుషులు. అమరావతి, హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా పనిచేసేది సిక్కోలు వాసులు. మేంవస్తే ఈ ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాను ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకాకుళంలో ఐటీ పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేశానని, భూమి కూడా కేటాయించామని గుర్తు చేశారు. అయితే కోడిగుడ్డు మంత్రి ఒక్కసారీ దీనిపై దృష్టిపెట్టిన పాపాన పోలేదన్నారు.

## సిక్కోలు ఆర్మీవాసులకు ప్రత్యేక కార్పొరేషన్

ఆర్మీలో, మిలటరీలో పెద్ద ఎత్తున సిక్కోలు వాసులుంటారని, వాళ్ల కోరిక మేరకు ప్రత్యేక కార్పోరేషన్‌ను తెదేపా ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో కార్యకర్తల పార్టీ అంటే గుర్తొచ్చేది టీడీపీయేనని, 2014లో కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షలిచ్చాం. ఇప్పటివరకు రూ.100కోట్లు ఇచ్చాం. వారి పిల్లలను కూడా చదివిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. అదిచూసి ఓర్వలేక వైసీపీ పాలకులు కేసులతో తెలుగు దేశం క్యాడర్‌ను భయపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. ఇలాంటి చెత్త కేసులకు తమ క్యాడర్ భయపడదని అంటూనే.. ఎవరెక్కువ కేసులు పెట్టించుకుంటారో వారికి అంతపెద్ద నామినేటెడ్ పదవులు ఇచ్చే బాధ్యత నాదని ఉత్తేజపర్చారు. పార్టీలో రికార్డ్ ఎవరిదో తెలుసా. జేసీ ప్రభాకర్ రెడ్డిపై వంద కేసులు ఉన్నాయి. ఆయన భయపడటం లేదని క్యాడర్‌ను ఉత్సాహపర్చారు. చంద్రబాబు అరెస్ట్ సమయాన్ని గుర్తు చేసుకుంటూ.. చేయని తప్పుకు చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు. మొదటిరోజు ములాఖత్‌కు వెళ్లి కన్నీరు పెట్టుకున్నాను. మేం ములాఖత్ అయిన బిల్డింగ్ చంద్రబాబు కట్టించిందేనని గుర్తు చేసుకున్నారు.





# జగన్ దిమ్మతిరిగేలా..

# తెదేపా-జనసేన గెలుపునకు రామ్మోహన్ పిలుపు

## తెదేపాతోనే శ్రీకాకుళం అభివృద్ధి సాధ్యమన్న ఎంపీ



శ్రీకాకుళం (చైతన్యరథం): టీడీపీ-జనసేన విజయానికి నాంది పలుకుతూ యువనేత శంఖారావం ప్రారంభించారని, అకుంఠిత దీక్షతో శ్రేణులన్నీ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఎంపీ రామ్మోహన్ పిలుపునిచ్చారు. యువగళం మన ప్రాంతానికి రాలేదన్న నిరాశను పారదోలుతూ, వస్తానని మాటిచ్చిన యువనేత లోకేష్ మాటపై నిలబడి శ్రీకాకుళంలో శంఖారావం పూరించడం పట్ల రామ్మోహన్ ధన్యవాదాలు తెలిపారు. సర్వనాశనమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకే లోకేష్ కంకణం కట్టుకున్నాడని, దేశంలోనే ఆంధ్ర అగ్రస్థానానికి చేరడం ఖాయమన్నారు. సైకో బాధితులకు లోకేష్‌నుంచి భరోసా లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన కార్యకర్తలు సదుంబిగించి మన గెలుపులో భాగంకావాలన్నారు. తెదేపా హయాంలో శ్రీకాకుళం నియోజకవర్గానికి కోట్ల నిధులు తెచ్చామని, మున్సిపాలిటీగా ఉన్న పట్టణానికి కార్పొరేషన్ స్టేటస్ ఇచ్చిందీ చంద్రబాబు ప్రభుత్వమేనన్నారు. ఇసుక దోపిడీ తప్ప వైసీపీ నేతలకు ఇంకేమీ తెలీదని ఎద్దేవా చేస్తూ.. రైతుకు నీరందించిన పాపాన పోలేదన్నారు. పేరుకే జిల్లా ప్రధాన కేంద్రం తప్ప, ఒక్క రోడ్డూ సరిగాలేదని, శ్రీకాకుళం నుంచి ఆముదాల వలస వెళ్లేరోడ్డు ప్రమాదకరంగా మారిందన్నారు. పాలనను ఇక్కడి మంత్రి, స్పీకర్ గాలికొదిలేసిన పరిస్థితి ప్రజలకు అర్థమైందన్నారు. వైసీపీ పాలనలో శ్రీకాకుళం వలసల జిల్లాగా మరింత పేరు పడిందని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పరిస్థితిని మార్చేందుకు ఇండస్ట్రియల్ జోన్, సెజ్‌లు ఏర్పాటు చేసుకుందామన్నారు. రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాలవారే ఇక్కడకు ఉద్యోగాలకోసం వచ్చేలా అభివృద్ధి సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంనుంచి ఆర్మీకి వెళ్లి దెబ్బతిన్న కుటుంబాలను ఆదుకుందామన్నారు. ఐదేళ్లయినా ఇక్కడ స్టేడియంలో ఒక్క ఇటుక పడలేదని, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను గాలికొదిలేశారని వైసీపీపై విరుచుకుపడ్డారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్టేడియం పూర్తిచేసే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందని, రానున్న కాలంలో శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు మార్చడానికి చంద్రబాబు సిద్ధంగా ఉన్నారు. పసుపుకండువా సత్తా ఏమిటో వైసీపీ సైకోలకు తెలియాలంటే.. జనసేన సోదరులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. చంద్రబాబు-పవన్ కళ్యాణ్ కలసి వస్తున్నారంటే జగన్‌కు నిద్రపట్టడం లేదని, రాబోయే ఎన్నికలకు కేడర్‌ను సిద్ధం చేసేందుకే లోకేష్ శంఖారావం యాత్ర ప్రారంభించారన్నారు. జగన్‌లాంటి నాయకులు భవిష్యత్తులో రాష్ట్రంలో అడుగుపెట్టాలంటే భయపడేలా రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉండేలా కృషి చేద్దామని రామ్మోహన్ పిలుపునిచ్చారు.























# మనకు లోకేష్ ఉన్నాడు..

## శ్రీకాకుళం సభలో తెదేపా ఇన్‌ఛార్జి లక్ష్మీదేవి

శ్రీకాకుళం (చైతన్యరథం): నిస్సత్తువ ఆవరించిన జాతి పునరుజ్జీవం కోసం యువనేత లోకేష్ శంఖారావం పూరించాడు. ఇక మనకు తిరుగులేదు. మనకు యువనేత లోకేష్ ఉన్నాడు. రెట్టించిన ఉత్సాహంతో ముందుకు పరిగెడదాం అని శ్రీకాకుళం టీడీపీ ఇన్‌ఛార్జి గుండా లక్ష్మీదేవి పిలుపు నిచ్చారు. యువగళం జైత్రయాత్రలో రాష్ట్రప్రజల గుండెల్లో స్థానం సంపా దించిన యువనేత లోకేష్ శంఖారావంలో భాగంగా ఇక్కడకు రావడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ నేతలు ఎన్ని అవమానాల పాల్జేసినా ప్రజలకోసం పోరాడుతున్న చంద్రబాబుకి తెలుగుజాతి రుణపడి ఉంటుంద న్నారు. అన్న ఎన్టీఆర్ సారధ్యంలో 4సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు మంత్రిగా తన భర్త పని చేశారని గుర్తు చేసుకున్నారు. యువనేత లోకేష్ మంత్రిగా ఉన్నపుడు శ్రీకాకుళానికి తాగునీటి ప్రాజెక్టు మంజూరైందని గుర్తు చేశారు. తెలుగుదేశం హయాంలోనే కళింగపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి 80శాతం పూర్తిచేశామని, ప్రస్తుత పాలకులు మిగిలిన 20శాతం పూర్తి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం హయాంలో 5వేల టిడ్కో ఇళ్లు మంజూరైతే 1238 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, చంద్రబాబుకు రాజకీయ గౌరవం దక్కుతుందన్న దుగ్దతో ఆ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వ కుండా వైసీపీ ప్రభుత్వం పనికిరానివాటిగా తయారు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు వింటూ 3132కి.మీ.ల పాదయాత్ర పూర్తిచేసిన లోకేష్ రేపటి తరానికి భరోసా ఇచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను అన్నివిధాలా ఆదుకున్న ప్రభుత్వం టీడీపీయేనని, రాష్ట్రానికి దశ దిశ చంద్రబాబే అన్నారు. సైకోను ఎన్నుకుని రాష్ట్రం దురవస్థల పాలైందని, మరో అవకాశమిస్తే పొలాలు, ఆస్తులు కబళిస్తాడన్న విషయాన్ని ప్రజలు గుర్తెరగాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థులను ప్రజలంతా గెలి పించుకోవాలని లక్ష్మీదేవి సూచించారు.

# ఐకమత్యమే మన బలం

## శ్రీకాకుళం సభలో జనసేన ఇన్‌ఛార్జి కోరాడ

శ్రీకాకుళం (చైతన్యరథం): తాడేపల్లి దొరను తరిమికొట్టే నిశ్చయంతో జనసేన- తెలుగుదేశం శ్రేణులు సమైక్యంగా ముందుకు కదలాలని జనసేన ఇన్‌ఛార్జి కోరాడ సర్వేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన-టీడీపీ ఎందుకు పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందో ప్రజలు గ్రహించాలని సూచించారు. ఒక్క అవకాశం ఇస్తేనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌కు, మరో అవకాశం ఇస్తే ప్రజలు ఊళ్లొదిలి పోవాల్సిన పరిస్థితి తీసుకొస్తాడన్నారు. అలాంటి అభివృద్ధి నిరోధకుడిని తరిమికొట్టాలంటే, జనసేన-టీడీపీ కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. మరో 2 నెలల్లో ఎన్నికలు రానున్నాయి, ఓటు ఆయుధంతో సైకో సర్కారుకు బుద్ధిచెబుదామని కోరాడ పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# ఉక్కూ మనదే.. హక్కూ మనదే

- పోరాడి సాధించిన పరిశ్రమ చేజారదు
- అవసరమైతే మనమే నడుపుకుందాం
- ఉత్తరాంధ్రకు జగన్ సర్కారు రిక్తహస్తం
- రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ విలాసం
- ప్రాజెక్టులు, పరిశ్రమలకు పాతర
- పరిస్థితి మారాలంటే వైకాపా పోవాలి
- అప్పుడు, ఎప్పుడూ ఉత్తరాంధ్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యం
- ఆముదాలవలస శంఖారావంలో యువనేత లోకేష్





ఆముదాలవలస (చైతన్యరథం): ఉత్తరాంధ్ర అభివృద్ధిని తిరోగమన దిశకు తీసుకెళ్లిన జగన్‌రెడ్డి, విశాఖ రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడని తెలుగుదేశం యువనేత తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఉత్తరాంధ్రను విధ్వంసానికి గురిచేసిన జగన్‌ను తరమికొడితే తప్ప, ఈ ప్రాంతం బాగుపడే రోజు రాదని హెచ్చరించారు. మూడు రాజధానుల పేరిట ఈ ప్రాంతంతో నాటకాలాడిన జగన్.. ఒక్క పరిశ్రమైనా తెచ్చాడా? ఒక్కరికైనా ఉద్యోగావకాశం కల్పించాడా? అని తీవ్రస్వరంతో నిలదీశారు. ఉత్తరాంధ్ర స్వరూపాన్నే మార్చేయగల రైల్వేజోన్‌ను 53ఎకరాల భూమి ఇవ్వకుండా.. అభివృద్ధిని పూర్తిగా అడ్డుకున్నాడని దుయ్యబట్టారు. సోమవారం రాత్రి ఆముదాలవలసలో నిర్వహించిన శంఖారావం సభలో యువనేత లోకేష్, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. ఎందరి పోరాటాలతోనో సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని, దాన్ని ప్రైవేట్ వ్యక్తులతో ఒప్పందాలు చేసుకుని అమ్ముకోవాలని జగన్ ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఉత్తరాంధ్రవాసులకు నేను హామీ ఇస్తున్నా. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కానివ్వం. ఉక్కూ మనదే. హక్కూ మనదే. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేలా చేస్తాం' అని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి సాకారమయ్యేది తెదేపాతోనే..

జగన్ తన పాదయాత్రలో ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చి మడమ తిప్పాడని, నేటికీ దాన్ని తెరిపించలేకపోయాడని దుయ్యబట్టారు. అబద్ధాలు చెప్పడం తప్ప జగన్‌కి ఇంకేమీ చేతకాదని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది టీడీపీయేనని, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పక్కా గృహాలు తెదేపా ప్రభుత్వ హయాంలోనే నిర్మించామన్నారు. అప్పుడు, ఎప్పుడూ ఉత్తరాంధ్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని లోకేష్ అన్నారు. నాడు వంశధార-నాగావళి అనుసంధాన పనులు ప్రారంభిస్తే, వైసీపీ ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నాగావళి-వంశధార నదుల అనుసంధానాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



ఆముదాలవలసలో ఎప్పుడూ అభివృద్ధి జరగని విధంగా 2014-19లో చేశామని, నారాయణపురం లిఫ్ట్ ఇరిగేషన్ ఆధునీకరణ పనులు తెలుగుదేశం చలవేనన్నారు. తాగునీటి పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి రూ.16 వందల కోట్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. అంతచేసినా, ఇక్కడ డమాబుస్ ఎమ్మెల్యే గెలవడానికి కారణం.. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడమేనని అన్నారు. కానీ రాబోయే రెండు నెలల్లో మనం చేసిన మంచి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని గట్టిగా చెప్పారు.

## అతనొక డమాబుస్ ఎమ్మెల్యే..

ఈమధ్యనే -ఇక్కడి డమాబుస్ ఎమ్మెల్యే ఇంటర్వ్యూ చూశా. ఆయనకు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆర్ అన్నాడు. మరి ఎన్టీఆర్ కుమార్తెను అసెంబ్లీలో అవమానిస్తుంటే.. చోద్యం చూశాడు. రాజకీయ భిక్ష పెట్టిన మహనీయుడి నువ్వు చేసిందేంటి.. పీకిందేంటి.? అని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. శాసన సభకు గౌరవం లేకపోవడానికి కారణం ఈ డమాబుస్ ఎమ్మెల్యేనే. సభా సాంప్రదాయాలు ఉల్లంఘించి సభ సాక్షిగా చంద్రబాబును అవమానిస్తే పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈ డమాబుస్ ఎమ్మెల్యే, పలాస కొండలరాజుతో అవినీతిలో పోటీ పడుతున్నాడు. ఐదేళ్లలో డమాబుస్ ఎమ్మెల్యే రూ.1000 కోట్లు సంపాదించుకున్నాడు' అంటూ పరోక్షంగా తమ్మినేనికి చురకలు అంటించారు. ల్యాండ్, శ్యాండ్ మాఫియాకు అడ్డాగా ఆముదాలవలసను మార్చాడని, కాంట్రాక్టర్లను వేధింపులకు గురిచేసి, కొడుకు పెళ్లికి రూ.1.30 కోట్లు వసూలు చేసుకున్న ఘనుడని దుయ్యబట్టారు. ఇసుకలో రూ.300 కోట్లు కొట్టేయడం ఒక ఎత్తయితే, వాలంటీర్, అంగన్వాడీ, షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు కూడా డబ్బులెక్కువ ఇచ్చిన వారికి అమ్ముకున్న ఘనుడని విమర్శించారు. పొలం తగాదాలున్నవారిని పంచాయతీ పేరుతో పిలిచి భూములు లాక్కున్న చరిత్ర ఈ డమాబుస్ ఎమ్మెల్యేదని, మైన్లతో పాటు వందల ఎకరాలు బలవంతంగా కొడుకు పేరుపై రాయించుకున్నాడని యువనేత లోకేష్ తీవ్ర వాగ్బాణాలు సంధించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక విచారణ వేసి వడ్డీతో చెల్లించి ప్రజలకు అప్పగిస్తానని హామీ ఇచ్చారు. ఒక స్పీకర్‌గా పని చేస్తుంటే.. నియోజకవర్గం ఎలా ఉండాలి? మంత్రికి ఆదేశాలు జారీ చేయొచ్చు. కానీ సొంత ఆదాయంపైనా ఈ డమాబుస్ ఎమ్మెల్యే ఆలోచించుకున్నాడు తప్ప నియోజకవర్గాన్ని పట్టించుకున్నదేదీ అని ప్రశ్నించారు. ఆముదాలవలస అభివృద్ధిపై ఏనాడైనా జగన్‌ను అడిగారా? కనీసం ఒక లేఖైనా రాశారా? ఒక్క రోడ్డైనా మంజూరు చేయించుకున్నారా? అని నిలదీశారు. ఆముదాలవలస అభివృద్ధిపై చర్చకు సిద్ధమా డమాబుస్ ఎమ్మెల్యే? అని తీవ్రస్వరంతో లోకేష్ సవాల్ చేశారు.

## అభివృద్ధికి రోడ్డు వేసుకుందాం..

తెలుగుదేశంప్రభుత్వం అధికారంలోకిరాగానే నాగావళి నదిపై బ్రిడ్జిని నిర్మిస్తామని, వంశధార నదిపై పురుషోత్తపురం బ్రిడ్జి ఏర్పాటుచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఆముదాలవలసలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు,పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీఇచ్చారు. దేశంలో ఎక్కడికి వెళ్లి నా సిక్కోలువాసులు కనబడతారని, మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేకనే వలసలు వెళ్తున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సెజ్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించి వలసలు ఆపే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

### అండగా నేనుంటా..

వైసీపీ ప్రభుత్వం నైతికత దిగజారి టీడీపీ కార్యకర్తలపైనే కాదు, జనసేన కార్యకర్తలపైనా అక్రమ కేసులు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు బాధ్యులైన అందరి పేర్లూ పుస్తకంలో రాశానని, ఎవర్నీ వదలబోనని లోకేష్ హెచ్చరించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక జ్యుడిషియల్ విచారణచేసి చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. 'ఎన్టీఆర్ దేవుడు. చంద్రబాబురాముడు. తప్పుడుగాళ్లకు ఈ లోకేష్ చండశాసనుడు. తప్పుడుగాళ్లను ఎవ్వరినీ వదలను..' అని హెచ్చరించారు. శంఖారావం ద్వారా పార్టీ శ్రేణులకు ఇచ్చే పిలుపొక్కటే -సూపర్ 6ను ప్రజల్లోకి తీసుకెళ్లండి. హామీలను ప్రతి గడపముందూ ఉంచండి. వైసీపీకి వాలంటీర్లుంటే.. మనకు 60లక్షల మంది కార్యకర్తలున్నారు. దేనికీ భయపడాల్సిన పనేలేదు. మీవెంట నేనున్నా' అని శ్రేణులకు లోకేష్ ధైర్యాన్నిచ్చారు. టీడీపీ- జనసేన కలిసి సైకోను, సర్కార్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.



# 'తమ్మినేని సీతారాం అక్రమాలకు రెడ్ బుక్ సరిపోదు'



ఆముదాల వలస, చైతన్యరథం: ఆముదాల వలసలో ఎమ్మెల్యే, స్పీకర్ తమ్మినేని సీతారాం అక్రమాలపై స్థానిక ప్రజలు భగ్గుమంటున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం ఆముదాల వలసలో నిర్వహించిన శంఖారావం సభలో స్థానిక టీడీపీ ఇంఛార్జ్ కూన రవికుమార్ తమ్మినేని సీతారాం అవినీతి చిట్టానంతా చదవి వినిపించారు. వెనువెంటనే సభకు హాజరైన ప్రజలు తమ్మినేని సీతారాం అక్రమాలన్నింటినీ రెడ్‌బుక్‌లో ఎక్కించాలని, అతన్ని వదలకూడదని గట్టిగా డిమాండ్ చేశారు. అప్పుడు లోకేష్ స్పందిస్తూ తమ్మినేని సీతారామ్ అక్రమాలన్నీ రాస్తే రెడ్‌బుక్ కూడా సరిపోదని అన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ్మినేని అవినీతిని బయటకు లాగడం, అతనికి తగిన శాస్తి చేయడం ఖాయమన్నారు. ఈలోపు స్టేజీ మీదున్న టీడీపీ-జనసేన నేతలు అవసరమైతే రెడ్ బుక్-2 ఓపెన్ చేయండని, తమ్మినేని అక్రమాలైతే అన్నీ లిఖించాల్సిందేనని లోకేష్‌ను కోరారు.

# తమ్మినేని సీతారాంకు పదవిలో కొనసాగే అర్హత లేదు

## - ఎంపీ రామ్మోహన్‌నాయుడు



ఆముదాల వలస, చైతన్యరథం: ఆముదాల వలస ప్రజలు తమ్మినేని సీతారాంను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేశారని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శించారు. శ్రీకాకుళం- ఆముదాలస రోడ్డు అధ్వాన్నంగా తయారుచేశారని, మంత్రి, స్పీకర్ గా ఉన్న వ్యక్తులు రోడ్డు వేసుకోలేకపోయారు, వారికి ఆ పదవుల్లో కొనసాగే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో ఆముదాల వలసలో జరిగిన శంఖారావం సభలో రామ్మోహన్‌నాయుడు ప్రసంగిస్తూ ఆముదాలవలసలో కూనరవికుమార్ పులిలా పోరాడుతున్నారని, నియోజకవర్గంలో ఇప్పటివరకు ఒక ఎత్తు, ఇకపై మరో ఎత్తు అని, నియోజకవర్గంలో పసుపు తప్ప మరో జెండా కనపడే పరిస్థితి లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే వరకు కార్యకర్తలు విశ్రమించొద్దన్నారు. 2014-19 నడుమ ఆముదాలవలస అందాలవలసగా వెలిగింది. కోట్లాదిరూపాయలతో అభివృద్ధి చేశారని, కూనరవికుమార్ ఎమ్మెల్యేగా ఉన్నపుడు బస్ కాంప్లెక్స్, టిడ్కో ఇళ్లు, రహదారులు ఎన్నోవచ్చాయని గుర్తు చేశారు. కానీ వైసీపీ నేతలు ఇసుకదందా, దోపిడీకోసమే పదవులను ఉపయోగించుకున్నారని, స్టేడియం గతంలో తెస్తే వీరు వచ్చాక కూల్చేశారని చెప్పారు. వంశధార, నాగావళి నదులు కలిగిన నియోజకవర్గం ఆముదాలవలసఅని, కూనరవికుమార్ ఎన్నోనిధులు తెచ్చి ప్రజలకు నీళ్లిచ్చేందుకు ప్రయత్నించారని, ఇప్పుడున్న ప్రజాప్రతినిధులకు ఇసుక తప్ప మరేమీ కన్పించడం లేదని, ఇసుక రేటు ఆకాశాన్నంటుతోందని, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అన్నారు. దౌర్జన్యంతోనే అయిదేళ్లు గడిపారని, ఇక ఎవరికీ భయపడే పరిస్థితి లేదని అన్నారు. ఆముదాలవలసకు ప్రస్తుతం సీతారాంతోపాటు ముగ్గురు సూపర్ ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారని, ముగ్గురు హుండీలు ఏర్పాటుచేసుకుని కలెక్షన్ వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రెండునెలల్లో వచ్చే ఎన్నికల్లో సైకిల్ పవర్ ఏంటో ఆముదాలవలస ప్రజలు చూపాలన్నారు. అధికారంలోకి వచ్చాక ఆముదాలవలస రైల్వేస్టేషన్ ను ప్రధాన స్టేషన్ గా తీర్చిదిద్దుతానని, కేంద్రం నుండి ఎటువంటి సమస్య ఉన్నా ఎర్రన్నాయుడు స్ఫూర్తితో వారధిగా పనిచేస్తానని అన్నారు. వంశధార ప్రాజెక్టుకు బొడ్డేపల్లి రాజగోపాలరావు పేరుపెట్టాలని పార్లమెంటులో గళమెత్తానని చెప్పారు. ఎన్నికల్లో ఓడాక జగన్ ఏదో ఒక ప్యాలెస్ కి వెళ్తాడని, ఆముదాలవలసలో పిల్లసైకోలు కూన రవికుమార్ ను దాటి ఎక్కడికి వెళ్తారని, లోకేష్ రెడ్ బుక్ లో పేర్లున్న వారు తప్పించుకోలేరని, వడ్డీతో సహా చెల్లిస్తారని అన్నారు. ఉద్యోగాల్లేక మన శ్రీకాకుళం వాసులు వలసలు వెళ్లే పరిస్థితులు ఉన్నాయని, ఆ పరిస్థితి మారాలంటే మళ్లీ టిడిపి వచ్చాక స్థానికంగానే పరిశ్రమలు ఏర్పాటుచేయాలని అన్నారు. ఆముదాలవలస సుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నవారు కన్పించకపోయారని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్కడ పరిశ్రమ ఏర్పాటుచేసి ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తుందన్నారు. కూనరవికుమార్ లాంటి నాయకుడు దొరకడం ఆముదాలవలస ప్రజల అదృష్టమని, నియోజకవర్గ అభివృద్ధికి తామిద్దరూ కలసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. టిడిపి-జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఈ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించాలని రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.









### యువనేత నారా లోకేష్

# శంఖారావం వివరాలు

**13-2-2024 (మంగళవారం) కార్యక్రమ వివరాలు**

**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా**

**పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గం**

**ఉదయం**

10.15 - శ్రీకాకుళం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ ప్రసంగం.
10.20 - శ్రీకాకుళం పార్లమెంట్ జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ప్రసంగం.
10.25 - మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.30 - శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రసంగం.
10.32 - పాతపట్నం నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ గేదెల చైతన్య ప్రసంగం.
10.34 - పాతపట్నం టీడీపీ ఇంఛార్జ్ కలమట వెంకటరమణ ప్రసంగం.
10.36 - పాతపట్నం శంఖారావంసభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 - పార్టీ కేడర్ తో లోకేష్ ముఖాముఖి.
11.26 - పార్టీ కేడర్ కు లోకేష్ చేతులమీదుగా బాబు సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28 - పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్ తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
1.05 - యువనేత నారా లోకేష్ పాలకొండ చేరిక.
1.05 - పాలకొండ పట్టణంలో భోజన విరామం.

**పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం**

**మధ్యాహ్నం**

2.15 - అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కిదారి శ్రావణ్ కుమార్ ప్రసంగం.
2.20 - ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ప్రసంగం.
2.25 - మన టిడిపి యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
2.32 - పాలకొండ నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ నిమ్మల నిబ్రం ప్రసంగం.
2.34 - పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ నిమ్మక జయకృష్ణ ప్రసంగం.
2.36 - పాలకొండ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
2.56 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్-6 కిట్ల అందజేత.
3.28 - పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.29 - పార్టీకేడర్ తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.30 - యువనేత కురుపాం అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**ఉమ్మడి విజయనగరం జిల్లా - కురుపాం నియోజకవర్గం**

**సాయంత్రం**

4.45 - అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కిదారి శ్రావణ్ కుమార్ ప్రసంగం.
4.50 - విజయనగరం జిల్లా జనసేన అధ్యక్షురాలు లోకం నాగమాధవి ప్రసంగం.
4.55 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
5.02 - కురుపాం నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ ప్రసంగం.
5.04 - కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి ప్రసంగం.
5.06 - కురుపాం శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.26 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
5.56 - పార్టీ కేడర్ కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
5.58 - టిడిపి కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
5.59 - పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.00 - రోడ్డుమార్గం ద్వారా పార్వతీపురం ప్రయాణం.
6.30 - పార్వతీపురం చేరుకుని, అక్కడ బస చేస్తారు.

# నేటి నుండి హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిజం గెలవాలి

***- 3రోజుల పాటు పర్యటించనున్న భువనేశ్వరి***

***- 7 నియోజకవర్గాల్లో కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ***

పుట్టపర్తి: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నేటి నుండి హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 3రోజులు పర్యటించనున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసిన సమయంలో మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చొప్పున ఆర్థికసాయంచేసి ఆదుకోనున్నారు. ఈ మేరకు హిందూపురం పార్లమెంటు పరిధిలో 7 నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. నేడు పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. బుధవారం ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు.గురువారం హిందూపురం, మడకశిర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మొత్తం 13మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు.

కపట సాక్షి

# నా జీవన లక్ష్యం.. రాష్ట్ర హితమే!

తెలియ జేస్తోంది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక ఈ సానుకూలత ఇంకా తీవ్రతరమై అధికార వైసీపీ తుడిచి పెట్టుకుపోయే అవకాశం ఉందని రాజకీయ పరిశీల కుల అభిప్రాయం.

**ఓటమి భయంతో జగన్ కూటమి అభాండాలు**

రాష్ట్రంలో ప్రజల మూడ్ పూర్తిగా రివర్స్ అయిందని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి కనువిప్పు కలగడంతో ఉచ్ఛనీచాలు లేకుండా ఆయన బృందగణం దుష్ప్రచారానికి దిగజారింది. ఇందులో భాగంగా జగన్‌రెడ్డి అవినీతి మానస పుత్రిక 'సాక్షి' సోమవారం నాడు పూర్తి అసత్యాలతో కూడిన ఒక కథనాన్ని వండివార్చింది. ఈ కథనం సారాంశమేమంటే... స్వప్రయోజనాలనే చంద్ర బాబు రాష్ట్ర ప్రయోజనాలుగా ప్రజలను నమ్మజూపే ప్రయత్నం చేస్తారని.. రానున్న ఎన్నికల తరుణంలో అదేబాటలో చంద్రబాబు నడుస్తున్నారని. ఈ దుష్ప్రచా రంలో భాగంగా గతంలో చంద్రబాబు వివిధ పార్టీలతో పెట్టుకున్న పొత్తులు, అందుకు ఆయన చెప్పిన కారణా లను ప్రస్తావించింది 'సాక్షి'.

దాదాపు అరపేజీ మేరకు వండి వార్చిన ఈ కపట కథనంలో..వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని, ఎన్నికల్లో గెలిచి, తద్వారా సంక్రమించిన అధికారాన్ని స్వప్రయో జనాలకు వాడుకున్న ఒక్క ఉదాహరణ కూడా జగన్ పత్రిక చూపలేకపోయింది. గతంలో బీజేపీతో రెండు సార్లు చంద్రబాబు పొత్తు పెట్టుకుని విడిపోయారని, మరలా పొత్తు కోసం ప్రయత్నిస్తున్నారని, అదే విధంగా పవన్ కల్యాణ్‌తోనూ పొత్తు పెట్టుకుని దూర మయ్యారని,మరలా దగ్గరయ్యారని చెప్పటం మినహా రాజకీయ పొత్తులను సొంతం కోసం వాడుకున్న సందర్భాలేమీ చెప్పలేక, తన కపట కథనంలోని డొల్లతనాన్ని సాక్షి బయట పెట్టుకుంది.

పొత్తుల ద్వారా రాష్ట్రంలోను, కేంద్రంలోను లభించిన అధికారాన్ని చంద్రబాబు రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసం కేంద్రంలోని యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీయే ప్రభుత్వాల హయాంలో ఏవిధంగా ఉపయోగించుకున్నది రాష్ట్ర ప్రజలందరికి తెలిసిన సంగతే. పొత్తుల ద్వారా కేంద్రంలో ప్రధానమంత్రులు, రాష్ట్రపతుల నియామకాల్లో కీలక పాత్ర పోషించి చంద్రబాబు దేశ స్థాయిలో తెలుగు పతాకాన్ని ఎగురవేశారు. అంతకు ముందు ఎన్నడూ.. కేంద్ర రాజకీయాల్లో తెలుగు రాష్ట్రా లకు అంతటి ప్రాధాన్యం లభించని సంగతి ప్రజలం దరికీ తెలుసు. ప్రస్తుతం పరిశీలనలో ఉన్న పొత్తులతో నవ్యాంధ్ర ప్రజలకు చంద్రబాబు నాయకత్వంలో గత ప్రాభవం తిరిగి లభిస్తుందన్న దుగ్ధ, కక్షలతో జగన్ మూకలు నీచానికి దిగజారుతున్నారు.

**మద్య నిషేధం**

గత ఎన్నికల ప్రచారంలో రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించిన తరువాతే మరలా ప్రజలను ఓట్లు అడుగు తానని నమ్మబలికిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాసిరకం మద్యాన్ని ఏరులై పారిస్తూ పేద ప్రజల జీవి తాలతోటి, ఆరోగ్యాలతోటి చెలగాటమాడుతున్న సంగతి ని ప్రజలు నిత్యం గమనిస్తున్నారు. అంతటి నయవంచ కుడైన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మద్యనిషేధాన్ని తొలగించిన సంగతిని జగన్‌రెడ్డి సొంత పత్రిక తప్పుపట్టటం విడ్డూరం కాదా? మద్య నిషేధాన్ని తొలగించటం తప్పైతే..మరి జగన్‌రెడ్డి మద్యనిషేధం హామీని ఎందుకిచ్చినట్లు?

ఈ విధంగా సాక్షి కపట కథనాలలోని అబద్ధాలు, వైరుధ్యాలు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మనసులో నిండుకుపోయిన అభద్రత, అలజడులకు అద్దం పడుతున్నాయని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టి.. వాటిని పదే పదే చెప్పటం జగన్‌రెడ్డి నైజమని ప్రజలు ఇప్పటికే గమనించారు.రాష్ట్రంలో జగన్‌రెడ్డి సినిమా అయిపోయి ందని ఇకనైనా ముఖ్యమంత్రి, ఆయన భజనగణం గుర్తించి సన్మార్గంలో నడుచుకుంటే మంచిది.

ఉమ్మడి, నవ్యాంధ్రప్రదేశ్‌లకు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన చంద్రబాబు ఆలోచనలు, విధానాలు, వాటి సత్ఫలితాలు, తెలుగు ప్రజల ఉన్నత భవి ష్యత్తు కోసం ఆయన చేసిన నిరంతర శ్రమ 'నా జీవన లక్ష్యం..రాష్ట్ర హితమే!' అన్న చందాన చంద్రబాబు తమ సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని ప్రజల కోసం అంకితం చేశారనడానికి అద్దం పడుతోందని రాజకీయ పరిశీల కులు ముక్త కంఠంతో అంటున్నారు. ■

## ఎన్టీయార్‌కు భారతరత్న ఇవ్వాలి

**కేంద్రానికి కనకమేడల విజ్ఞప్తి**



అమరావతి, చైతన్యరథం: దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇవ్వాలని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో సంక్షేమ పథకాలకు ఎన్టీయాయర్ ఆద్యుడని పేర్కొన్నారు. ఈ మేరుకు ప్రధాని నరేంద్రమోదీ, హోంశాఖా మంత్రి అమిత్ షాకు సోమవారం లేఖలు రాశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఐదుగురికి అత్యున్నత పురస్కారమైన భారత రత్న ప్రకటించిన సంగతి తెలిసిందే.

## జగన్ పాలనలో బానిసలుగా బీసీలు

**పెత్తనమంతా ఒకే సామాజికవర్గం చేతిలో**

**వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి ధ్వజం**



అమరావతి: వైకాపా ప్రభుత్వం, సీఎం జగన్‌పై ఆ పార్టీ నేతలనే విరుచుకు పడుతున్నారు. తాజాగా ఆ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తీవ్ర విమర్శలు చేశారు. బీసీలకు పదవులు ఇచ్చారు తప్ప... అధికారాలు లేవని, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేసే పరిస్థితి పార్టీలో లేదని అన్నారు. కీలక పదవులన్నీ ఒకే సామాజిక వర్గం చేతిలోనే ఉన్నాయని, బీసీ వర్గాలు వైకాపాకు దూరమవుతున్నాయని తెలిపారు. వాళ్లకు ప్రోటోకాల్ పాటించట్లేదని, బీసీలు ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. వైకాపాలో సామాజిక న్యాయం నేతిబీరకాయులో నెయ్యి లాంటిదని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ నా ఎస్సీ నా ఎస్టీ, నా బీసీ మాటలేగానీ... వారి మనోగతం అర్థం చేసుకోవట్లేదన్నారు రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి తీసుకొచ్చారని, రూ.లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని నడుపుతున్నారని ధ్వజమెత్తారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ ఈనెల 28కి వాయిదా



ఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు బెయిల్ రద్దుపై విచారణ ఈనెల 26వ తేదీకి వాయిదా పడింది. చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

ఈ కేసు సోమవారం విచార ణకు రాగా జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం ఈనెల 26కు వాయిదా వేసింది. సీనియర్ న్యాయవాది హరీశ్‌సాల్వే అందుబాటులో లేకపోవడంతో వాయిదా వేయాలని చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. మూడు వారాల తర్వాత విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అయితే సీఐడీ తరపు న్యాయవాది రంజిత్‌కుమార్ స్పందిస్తూ కౌంటర్ దాఖలుకు గతంలో సమయం తీసుకుని ఇప్పుడు మళ్లీ వాయిదా కోరుతున్నారని కోర్టుకు తెలిపారు. చంద్రబాబు తరఫున కౌంటర్ దాఖలు చేశారని చెప్పారు. విచారణకు తేదీని నిర్ణయించాలని కోరారు. తొలుత రెండు వారాల తర్వాత లిస్ట్ చేయాలని ఆదేశించిన ధర్మాసనం.. రంజిత్‌కుమార్ విజ్ఞప్తితో ఈనెల 28కి వాయిదా వేసింది.

## వైనాట్ 175 నినాదం వెనుక భారీ కుట్ర

- దొంగ ఓట్లతో లబ్ధిపొందాలనే ప్రయత్నం
- ఓటర్లనూ బదిలీ చేస్తున్న వైసీపీ
- పురంధేశ్వరీ ధ్వజం



అమరావతి, చైతన్యరథం: సీఎం జగన్‌రెడ్డి వైనాట్ 115 నినాదం వెనుక భారీ కుట్ర ఉందని... వచ్చే ఎన్నికల్లోనూ దొంగ ఓట్లతో లబ్ధిపొందాలని చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆరోపించారు. వైకాపా తమ అభ్యర్థులతోపాటు ఓటర్లను కూడా ఒక చోటు నుంచి మరొక చోటుకు బదిలీ చేస్తోందని ఆరోపించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వీటిని నిలువరించాలని కోరారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని పురందేశ్వరి విమర్శించారు. ప్రభుత్వ పనితీరులో లోపాలను ప్రస్తావించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు.

విజయవాడ భాజపా కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈనెల 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహిస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ పాలన, నాయకత్వం పట్ల ఆకర్షితులై ఆరు జిల్లాల్లో పారిశ్రామికవేత్తలు, ఇతర పార్టీల నాయకులు భాజపాలో చేరుతున్నారని తెలిపారు.

ప్రకాశం, చిత్తూరు జిల్లాల నుంచి ఏలూరు రామచంద్రారెడ్డి, కాపూరి వాసు, బనాబత్తిన సుబ్బారావు, ఖాదర్ వలీసబ్బీ, రామచంద్రారెడ్డి తదితరులకు పురందేశ్వరి భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 'ఎక్స్'లో నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో ఉన్న #BabuSuper-6 హ్యాష్‌ట్యాగ్




అమరావతి, చైతన్యరథం: #BabuSuper-6 అనే పేరుతో ఉన్న హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడి యా వేదిక 'ఎక్స్'లో దేశవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో ఉంది. శంఖా రావం కార్యక్రమంలో భాగంగా టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత అమలు చేయబోయే సూ పర్ సిక్స్ పథకాలను టీడీపీ సోషల్ మీడి యా విభాగం విస్తృతంగా నెటిజన్లలోకి తీసు కెళ్తోంది. సూపర్ సిక్స్ పథకాల పట్ల నెటి జన్లు విశేషంగా ఆకర్షితులై తిరిగి షేర్ చేస్తున్నారు. దీంతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఈ పోస్టు ట్రెండ్ అవుతోంది. 'ఎక్స్' వేదికగా సూపర్ సిక్స్ పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.

# రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు

- కలుషిత మంచినీటితో పోతున్న ప్రాణాలు
- అధికారికంగా ఇద్దరు, అనధికారికంగా 10 మంది మృతి
- ఆసుపత్రుల నిండా అతిసార బాధితులు
- జగన్‌రెడ్డి అసర్థత పాలనే కారణం
- చలించని ముఖ్యమంత్రి
- అవగాహన లేని ఆరోగ్య మంత్రి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆగ్రహం



> ‘‘ డ్రైనేజ్‌లలోని మురుగునీరు తాగునీటి పైపులైన్లలో కలుస్తుంటే ప్రభుత్వంలో చలనం లేదు. మున్సిపాలిటీలు, పంచాయతీలకు సంబంధించిన రూ.14వేలకోట్లను దారిమళ్లిం చడంపై చూపిన శ్రద్ధలో పావువంతు కూడా జగన్ రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చూపడం లేదు. కేవలం రూ.350 లకు లభించే కొళాయి సెట్ కు ప్రభుత్వం రూ.1300 లు వసూలు చేసింది. పేదలనుంచి అందినకాడికి వసూలుచేయడంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధలో ఆవగింజంతకూడా వారికి సురక్షితమైన మంచినీరు అందించడంపై, వారి ఆరోగ్యరక్షణపై లేదు. టీడీపీ ప్రభుత్వంలో నెలకోసారి తాగునీటి రిజర్వాయర్లు, ట్యాంకులు శుభ్రపరిచేవారు. ఈ ప్రభుత్వం వచ్చాక మంచినీళ్ల ట్యాంకుల ముఖం చూసే వారు కూడా లేకుండా పోయారు.

అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డి అసమర్థ పాలనలో రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు తలెత్తిందని, గడచిన పదిరోజుల్లో కలుషిత మంచినీరు తాగి అధికారికంగా ఇద్దరు, అనధికారికంగా 10 మంది మరణించారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు తెలిపారు. అతిసారవ్యాధితో వేలాదిమంది ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారని, గుంటూరులో ఇద్దరు చనిపోయి, ప్రభుత్వాసుపత్రిలో 20మందికి పైగా చికిత్స పొందుతుంటే, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిలో ఏమాత్రం చలనంలేదని విమర్శించారు. ప్రజలు కలుషిత నీరుతాగి చనిపోతుంటే ముఖ్యమంత్రి తనకుఏమీ సంబంధంలేదన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. తన సంపాదన కోసం జగన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అమ్మిస్తున్న కల్తీ మద్యంతో ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతిని, వేలాదిమంది పేదలు.. ప్రాణాలు కాపాడుకోవడానికి ఆసుపత్రుల్లో చేరుతున్న ఉదంతాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్నాయని, అవి అలా ఉండగానే ఇప్పుడు కలుషిత నీరుతాగి ఏకంగా ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న దుర్ఘటనలు చూస్తుంటే వైసీపీప్రభుత్వంలో పేదలప్రాణాలకు ఏమాత్రం రక్షణ లేదని తేలిపోయిందని అన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## అవగాహన లేని ఆరోగ్య మంత్రి

కలుషిత నీరు తాగి చనిపోయారని, 20 మందికి పైగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని గుంటూరు సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వయంగా చెప్తే, కలుషిత నీటి వల్లే చనిపోయారని మీరెలా చెబుతారంటూ తనను ప్రశ్నించిన విలేకరులపై మంత్రి విడదల రజనీ చిందులేయడం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. క్షేత్రస్థాయిలో తన శాఖలో ఏంజరుగుతోందో అప్పుడప్పుడు అయినా సమీక్షలు చేస్తే మంత్రులకు వాస్తవాలు తెలుస్తాయని, ప్రశ్నించే వారిపై, ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షాలపై ఎదురు దాడి చేయడం తప్ప మంత్రులకు తమ శాఖల్లో జరిగే విషయాలు పట్టడంలేదని అన్నారు. హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించే పరిస్థితి వస్తే ప్రజలకు అండగా ఉంటామని మంత్రి చెప్పడం సిగ్గుచేటని అన్నారు. గుంటూరు నగరంతోపాటు, రాష్ట్రంలోని పలు ప్రధాననగరాల్లో అతిసార బాధితులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించే పరిస్థితివస్తే అప్పుడు ప్రజలకు అండగా ఉంటామంటున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మాటలు.. ప్రజారోగ్యంపై పాలకులకు ఉన్న నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోతుంటే వైద్యారోగ్యశాఖతో పాటు, మున్సిపల్‌శాఖ చోద్యం చూస్తున్నాయని విమర్శించారు.

## జగన్‌రెడ్డి అసమర్థతే కారణం

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం జగన్‌రెడ్డి సర్కార్‌కు కొత్త కాకపోయినా, మరీ ఇంతదారుణంగా పేదలకు శుభ్రమైన తాగునీరు కూడా అందించకుండా వారిని బలితీసుకోవడాన్ని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కలుషిత తాగునీటి వల్ల సంభవించిన మరణాలతోపాటు, పేదలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు కావడానికి జగన్‌రెడ్డి, అతని సర్కార్ అసమర్థతే కారణమని అని ఆనంద్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదలను దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ ఆరోగ్యరక్షణపై లేదు

కలుషిత తాగునీటి సమస్య రాష్ట్రమంతా ఉందని, డ్రైనేజ్‌లలోని మురుగునీరు తాగునీటి పైపులైన్లలో కలుస్తుంటే ప్రభుత్వంలో చలనంలేదని ఆరోపించారు. మున్సిపాలిటీలు, పంచాయతీలకు సంబంధించిన రూ.14వేలకోట్లను దారిమళ్లించడంపై చూపిన శ్రద్ధలో పావువంతు కూడా జగన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చూపడం లేదని, కేవలం రూ.350 లకు లభించే కొళాయి సెట్‌కు ప్రభుత్వం రూ.1300 లు వసూలు చేసిందని, పేదలనుంచి అందినకాడికి వసూలుచేయడంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధలో ఆవగింజంతకూడా వారికి సురక్షితమైన మంచినీరు అందించడంపై, వారి ఆరోగ్యరక్షణపై లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో రూ.500 కోట్లతో గుంటూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించామని, తమ హయాంలోనే ఆ పనులు 90 శాతం పూర్తయ్యాయని, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ పనుల పురోగతి ఏమిటో కూడా తెలియని దుస్థితి ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నెలకోసారి తాగునీటి రిజర్వాయర్లు, ట్యాంకులు శుభ్రపరిచేవారని, ఈ ప్రభుత్వం వచ్చాక మంచినీళ్ల ట్యాంకుల ముఖం చూసే వారు కూడా లేకుండా పోయారని విమర్శించారు.

# వైసీపీ గుర్తింపును రద్దు చేయాలి

- మంత్రి పెదిరెడ్డి, ఎంపీ గురుమ్మూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డిలను పోటీకి అనర్హులుగా ప్రకటించాలి
- చిన్న స్థాయి అధికారులతోపాటు పెద్ద తిమింగలాలపై కూడా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఎన్నికల సంఘంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన టీడీపీ మాజీ మంత్రి కే.ఎస్. జవహర్

> ‘‘ ఎన్నికల తంతుని అపహాస్యం చేస్తున్న వైసీపీ ఎంపీ గురుమూర్తి, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలాంటి కొందరు ప్రజాప్రతినిధులు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సంకోచిస్తున్నారు. ఆయన కళ్లప్పగించి చూస్తుంటే అధికారంలో ఉన్నామన్న అహంకారంతో వారు పేట్రేగిపోతున్నారు. వారు తమకు అండగా ఉన్నారన్న ధైర్యంతో అధికారులు కూడా ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారు.



అమరావతి, చైతన్యరథం: రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు పాల్పడుతూ,ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజాస్వామ్య హననానికి పాల్పడుతున్న వైసీపీ గుర్తిం పును తక్షణమే రద్దు చేయాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కెఎస్ జవహర్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ముఖ్యంగా అధికారపార్టీ తీరుపై ఎందుకు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తోన్న ఏపీ ఎన్నికల సంఘంపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిపెట్టాలని డిమాండ్‌చేశారు. కంచే చేనుని మేస్తున్నట్లు ప్రభుత్వం, అధికారులే తప్పులు చేస్తుంటే రాష్ట్రంలో ఇక ప్రజల స్వేచ్ఛకు రక్షణ ఎక్కడ ఉంటుందని, ఎన్నికల గొప్పతనం, ఓటువిలువ, ఓటు హక్కుకిఉండే ప్రాధాన్యత ప్రజలకు తెలియాలంటే తప్పు చేసిన అధికారుల్ని కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే శిక్షించాలని కోరారు. చంద్రమౌళీశ్వర్‌రెడ్డి,అనంతపురం డీఐజీ లాంటి అధికారుల్ని..పూర్తిగా ఎన్నికలకు దూరం చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించాల్సిన విధంగా స్పందిస్తే ఇకపై ఎవరైనా తప్పుచేయాలంటే వెనకాడతారన్నారు. పెద పెద్ద తిమింగలాల్ని వదిలేసి చిన్నచిన్న చేపల్ని శిక్షించి నందువల్ల ఉపయోగం ఉండదనే వాస్తవాన్ని కూడా కేంద్రఎన్నికల సంఘం గ్రహించాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని,వ్యవస్థల ద్వారాలబ్ధిపొందేందుకు జగన్‌రెడ్డి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తున్నాడన్నారు. చివరకు ఎన్నికల వ్యవస్థనే నిర్వీర్యం చేయడానికి అధికార యంత్రాంగాన్ని భ్రష్టుపట్టించాడని, ఓటర్లను.. అధికారుల్ని ప్రభావితం చేస్తూ, వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు తహతహలాడుతున్నాడని,దేశంలో గతంలో ఏ నాయకుడు చేయని విధంగా ఓటర్ల జాబితాను జగన్‌రెడ్డి దుర్వినియోగం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. అధికారుల లాగిన్ ఐడీతో ఓటర్ కార్డుల్లో మార్పులుచేర్పులు చేయించిన జగన్ రెడ్డి నిర్వాకంతో చివరకు అధికారులు బలైపోతున్నారని, గతంలో తిరుపతి ఎంపీ ఉపఎన్నికల్లో జగన్‌రెడ్డి, అతని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల సాయంతో చేయాల్సిన అక్రమాలన్నీ చేశారని తెలిపారు. ఇప్పుడు మరలా అదే తిరుపతి అసెంబ్లీ పరిధిలో మంత్రి పెద్దిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల తాముచేసే తప్పులకు అధికారుల్ని బలిపశువుల్ని చేయబోతున్నారని అన్నారు.

## మంత్రిపెద్దిరెడ్డి, గురుమ్మూర్తి, చెవిరెడ్డిలను పోటీకి అనర్హులుగా ప్రకటించాలి

ఎన్నికల తంతుని అపహాస్యం చేస్తున్న వైసీపీ ఎంపీ గురుమూర్తి, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలాంటి కొందరు ప్రజాప్రతినిధులు, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. ఆయన కళ్లప్పగించిచూస్తుంటే అధికారంలో ఉన్నామన్న అహంకారంతో వారు పేట్రేగిపోతున్నారన్నారని, వారు తమకు అండగా ఉన్నారన్న ధైర్యంతో అధికారులు కూడా ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.

## ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు ఎన్నికల సంఘం కార్యాలయంలో పనిచేయడమేంటి?

గతంలో మంగళగిరి తహసీల్దార్‌గా పనిచేసిన రామ్ ప్రసాద్.. నేడు ఎన్నికల సంఘం కార్యాలయంలో డిప్యుటేషన్‌పై పనిచేయడం ఏమిటని జవహర్ ప్రశ్నించారు. ఆరోపణలున్న ఇలాంటి వారే కీలకస్థానాల్లో మరీ ముఖ్యంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఎలా విధులు నిర్వహిస్తున్నారో ప్రభుత్వం, ఎన్నికల సంఘమే చెప్పాలన్నారు. ఎన్నికల వ్యవస్థని మేనేజ్ చేస్తూ, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి అధికారంలోకి రావాలని చూస్తున్న జగన్ రెడ్డికి సహకరిస్తున్న అధికార యంత్రాంగంపై, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ ఎందుకు తటపటాయిస్తోందని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం వైఖరితో ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడిన వారికి కీలక పదవులు

ప్రభుత్వాధికారుల లాగిన్ ఐడీలతో నియోజకవర్గాల్లో జగన్ పార్టీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, తమకు ఉన్న అధికారాలను, స్వేచ్ఛను అధికారపార్టీకి ధారాధత్తం చేసి వ్యవస్థలను అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని, వారిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఎన్నికల సంఘం కూడా ఉపేక్షిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడి, తన వాళ్లను గెలిపించిన తన పార్టీ వారికి, అధికారులకు ముఖ్యమంత్రి కీలక పదవులు కట్టబెడుతున్నారని అన్నారు. గతంలో భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి ఉపఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందుకు గాను, జగన్ రెడ్డి ఆయన్ని టీటీడీ ఛైర్మన్ ని చేశాడని, తప్పులు చేసేవాళ్లను ముఖ్యమంత్రే కాపాడుతుంటే, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందా అని జవహర్ ప్రశ్నించారు.

# అగ్నిప్రమాద బాధితులను వైబీవీ ఆర్థికసాయం



ఉయ్యూరు (చైతన్యరథం) : పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు నాగన్నగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించి రెండు ఇళ్ళు పూర్తి గా దగ్ధమై రెండు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ ఆ ప్రాంతానికి వెళ్లి బాధితులను పరామర్శించి వారికి కొంత ఆర్థిక సాయం అందించారు. ప్రమాదం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వై.వి.బి. మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు. బాధితులు కట్టుబట్టలతో బయటపడ్డారని అన్నారు. ప్రభుత్వం తరుపున ఎటువంటి సాయం అందకపోవడం శోచనీయమన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఇటువంటి ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రభుత్వం తరపున తక్షణసాయం చేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని విమర్శించారు ,బాధితులకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అబ్బుతుల్లా (బాబు), ఎస్సీ సెల్ నాయకులు భాగ్యారాజ్,టీడీపి నాయకులు గోరంట్ల నరేంద్ర, శ్రీనివాస రావు, నాగేంద్ర, అజయ్, సాయి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'నా మొదటి ఓటు చంద్రబాబుకే'



**- ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ నేతలు**

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): నా మొదటి ఓటు అభివృద్ధికే... నా మొదటి ఓటు చంద్రబాబుకే... అంటూ ప్రచార కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెంలోని 5వ వార్డు కౌన్సిలర్ కరుటూరి రమాదేవి ఇంటి వద్ద టీడీపీ సీనియర్ నేత మండవ లక్ష్మణరావు, నంబూరి రామచంద్రరాజు, పరిమి సత్తిపండు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, సాయిల సత్యనారాయణలతో కలిసి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్" ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో కొత్తగా నమోదైన యువ ఓటర్లలో పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నామని, మొదటి ఓటు అభివృద్ధికి సహకరించేలా ఉండాలని కోరడంతో పాటు ఆరాచకాన్ని పారదోలాలని యువతకు పిలుపునిస్తున్నామన్నారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ఉన్న యువ ఓటర్లను మొదటిసారి ఓటు హక్కు వినియోగించే యువతను తెలుగుదేశంపార్టీకి ఓటు వేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని అన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి... వైసీపీ హయాంలో జరుగుతున్న విధ్వంసంపై యువతకు తెలియజేస్తూ వారిలో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని దాసరి చంద్ర శేషు పిలుపునిచ్చారు. ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలను ప్రత్యేకంగా ప్రచారం చేయడంతో పాటు ఓటు యొక్క ప్రాముఖ్యతపై కూడా వారితో ముఖాముఖి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంపా రాజేంద్ర, యువత అధ్యక్షుడు కోనేటి చంటి, అలాగే ఈ కార్యక్రమ వారియర్స్, గెడా సుబ్రహ్మణ్యం, తాళ్లూరి వెంకటేశ్వరరావు, మన్యం దుర్గారావు, పోలవరం యువ నాయకుడు బొబ్బర రాజు, గోలి అనిల్, లాగు రాజ్ కుమార్, అయ్యప్ప, పులపాకుల విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి కాదు...
# వంచనకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ : ప్రత్తిపాటి

**– 100 మంది యువకులు టీడీపీలో చేరిక**



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ నమ్మకానికి కాదు, నయవంచనకు బ్రాండ్ అంబాసిడర్ అని ధ్వజమెత్తారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. సొంత కుటుంబ సభ్యుల నుంచ సాధారణ కార్యకర్తల వరకు ఆ విషయం ఆలస్యంగానైనా బోధ పడడంతోనే వైకాపాలో ఎవరూ ఇమడలేక పోతున్నారన్నారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు కూడా ఆ స్థాయి ఉక్కబోత అనుభవిస్తున్నారంటేనే జగన్ తీరు, వైకాపాలో పరిస్థితులు ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు ప్రత్తిపాటి. చిలకలూరిపేట 30వ వార్డుకు చెందిన పలువురు ముస్లిం యువకులు తెదేపాలో చేరారు. టీమ్ ఆఫ్ హార్స్ గ్యారేజ్‌కు చెందిన 100 మంది యువకులు ప్రతిపాటి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ప్రత్తిపాటి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. జగన్ పాలనలో ఇటు ప్రజలు గానీ, అటు వైకాపా పార్టీలో గానీ ఎవరూ సంతృప్తిగా, సంక్షేమంతో లేరని, కేవలం జగన్, అతడి కోటరీలో కొందరు మాత్రమే వేల కోట్లు వెనకేసుకుంటున్నారన్నది బహిరంగ రహస్యమన్నారు. ఈ పరిస్థితుల్లోనే గత ఎన్నికల్లో పార్టీ కోసం ఆస్తులు అమ్ముకున్న వారు, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులు తెచ్చి పనులు చేసిన వారు ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారన్నారు. అయినా వారందరినీ గాలికి వదిలేసి జగన్ తన స్వార్థం తాను చూసుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో ఏం చేయాలని పాలుపోక అనేకమంది వివిధ విపక్ష పార్టీల్లోకి చేరుతున్నారన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్నా క్యాంటీన్ : కందుల చిట్టిబాబు



జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి దాత సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన కురుకూరి సీతారామకృష్ణ కుమారులు నీలాద్రి రావు పేట గ్రామ టీడీపీ అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి, రమేష్ ల ఆర్థిక సాయంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు ముఖ్య అతిథిలుగా హాజరై అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కందుల చిట్టిబాబు మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు అన్న క్యాంటీన్ పెట్టి పేదలకు 5 రూపాయలకే అన్నదానం నిర్వహిస్తే వాటిని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేయడం చాలా అన్యాయమని వారికి కళ్ళు తెరి పించేందుకు జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో సంవత్సర కాలంగా జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్నారని దీనికి దాతలు కూడా ముందుకు వచ్చి సహకరిస్తున్నారని మళ్లీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గంలో ప్రతిరోజు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీనుమణి బాబు, కొత్త కొండబాబు కందుల విజయ్, సుంకవిల్లి రాజు, కందుల వినయ్, కందుల జమ్మి, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి రామారావు, కందుల గంగాధర్, పరిమి సత్తిబాబు, సోని బోయిన అప్పారావు, సోడా సాని ధర్మరాజు, కట్టు అప్పారావు పి. సూర్యనారాయణ రాజు, కారుకొండ శ్రీను, అడప గోపాలరావు, గుమ్మడి గంగాధర్, పోతూరి సందీప్, వైభోగుల గంగారావు, కందుల భద్రరావు, బోళ్ల గోపి, కందుల సత్యనారాయణ, కురుకూరి లచ్చబాబు, బొడ్డు రాంబాబు, గంధం సూరిబాబు, బిక్కిన ప్రసాద్, బొడ్డు వినయ్, బొడ్డు మంగరాజు, కందుల చిన్న, తివిరి శెట్టి త్రిమూర్తులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి నడుద్దాం.. రాష్ట్రాన్ని బాగు చేసుకుందాం

**- జగన్ రెడ్డి పాలనలో గ్రామాభివృద్ధిని గాలికొదిలేశారు**

**- వైసీపీ పాలనపై 'పల్లెబాట'లో ధ్వజమెత్తిన వర్ల కుమార్ రాజా**



పామర్రు (చైతన్యరథం): జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని, రాష్ట్రాభివృద్ధిని అధోగతిపాలు చేశాడని పామర్రు టీడీపీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. పెదపారపూడి మండలం వెంద్రపగడ, వింజరంపాడు,తమలంపాడు, గ్రామాలలో "పల్లెబాట" కార్యక్రమం 8వ రోజు నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబు రావాల్సిందేనన్నారు. ఐదేళ్ళ అధికారంలో ఉండి ఏ గ్రామంలో అయినా రోడ్డు వేశామని గానీ, కాలువలు తీశామని గానీ చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడు. పంచాయతీల ఖాతాల్లోని రూ.12 వేల కోట్ల నిధులు దారి మళ్లించాడు. సర్పంచులకు చెక్ పవర్ లేకుండా చేశారు. నిధులు విధులు లేని వ్యవస్థలుగా పంచాయతీలను చేశారు. దగాపడిన పంచాయతీ వ్యవస్థ బాగుపడాలంటే బాబు రావాల్సిందేనని పిలుపనిచ్చారు. ఎన్నికల సమయంలో శక్తి వంచన లేకుండా పని చేద్దాం. మన హక్కుల్ని సాధించుకుందాం. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుదాం. గ్రామ సీమల్ని దేశానికి ఆదర్శంగా నిలుపుకుందాం.

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ.. అభివృద్ధిపై లేదు. ఆ విషయం మన నియోజకవర్గంలోని ఏ గ్రామంలోని ఏ పిల్లాడిని అడిగినా చెబుతాడు. మరో 60 రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు నడుం బిగించి పని చేద్దాం. పల్లెబాటను పల్లెల అభివృద్ధి కోసం మేనిఫెస్టో రూపకల్పనకు మార్గదర్శకంగా వాడుకుందామని వర్ల కుమార్ రాజా సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహి ళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వ అరాచకాలపై అలుపు లేని పోరాటం

**- తెలుగుదేశం- జనసేన ఉమ్మడి ప్రభుత్వస్థాపనే లక్ష్యం**



చోడవరం //రామచంద్రపురం (చైతన్యరథం) : జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా చేసిన అరాచక అటవిక పాలనపై అలుపెరుగనిపోరాటం తెలుగుదేశం - జనసేన పార్టీ ల పోరాటం అని రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ, జనసేన ఇన్-ఛార్జ్ లు రెడ్డి సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి చంద్రశేఖర్‌లు అన్నారు. "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం రామచంద్రపురం రూరల్ మండలం చోడవరం గ్రామంలో 2వ రోజు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వైసీపీ పాలన పై ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అభివృద్ధి లేని పరిపాలన చేసి ప్రజలను అధోగతి పాలు చేసిన జగన్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్దిదారులకు వడ్డీలు మోత!



- ప్లాట్లు అప్పగించకుండానే బ్యాంకు వాయిదాలు చెల్లించమని నోటీసులు
- లబోదిబో మంటున్న లబ్దిదారులు
- ప్లాట్లు అప్పగించనంత వరకు వడ్డీ కట్టనవసరం లేదన్న తోట హామీ ఏమైనట్లు..?
- ప్రభుత్వమే చెల్లించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ డిమాండ్

**మండపేట (చైతన్యరథం):** టిడ్కో లబ్దిదారులకు బ్యాంకువారు వాయిదాలు చెల్లించాలంటూ నోటీసులు పంపటం మండపేట పట్టణంలో దుమారం రేపుతుంది. ప్రభుత్వం వారు లబ్దిదారుల పేరున తీసుకున్నది రూ.3 లక్షల 65 వేల రూపాయలు అయితే బ్యాంకు వారు మాత్రం రూ.4 లక్షల 70 వేలు కట్టాలని చెప్పి లబ్దిదారులకు నోటీసులు, ఫోన్లు రావటంతో కొంత మంది లబ్దిదారులు ఈరోజున శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గార్ని కలసి తమ గోడును విన్నవించుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ లబ్దిదారులతో కలసి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మీడియాతో మాట్లాడుతూ ప్లాట్లు అప్పగించకుండా వాయిదాలు ఎలా చెల్లించమంటారని, అంతేకాకుండా లబ్దిదారుల పేరున ప్రభుత్వం తీసుకున్నది రూ.3 లక్షల 65 వేల రూపాయలు అయితే బ్యాంకు వారు మాత్రం రూ.4 లక్షల 70 వేలు కట్టాలని నోటీసులు పంపటం దారుణం అన్నారు. తోట త్రిమూర్తులు గారు మండపేట కౌన్సిల్ సమావేశాలలో అనేక సార్లు లబ్దిదారులు ఏరోజునైతే ఇంట్లోకి వెల్తారో ఆరోజు వరకు ఒక్కరూపాయి వడ్డీ కట్టనవసరం లేదని, అప్పటి వరకు ప్రభుత్వమే చెల్లిస్తుందని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. తోట తన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

మూడు సంవత్సరాల క్రితం లబ్దిదారులు అందరినీ బ్రతిమాలి, బెదిరించి బ్యాంకులకు తీసుకువెళ్ళి ప్లాట్ల తనఖా పెట్టించి కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి తీసుకున్నారన్నారు. ఈ దబ్బంతా ఎవరి జేబులోకి పోయిందని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. టిడ్కో ఫ్లాట్లకు పార్టీ రంగులు వేసుకోవడంలో చూపిన శ్రద్ధ పనులు పూర్తి చేయడంలో లేదన్నారు. గత ఏడు సంవత్సరాల క్రితం ఫ్లాట్ల కోసం లక్ష రూపాయలు మున్సిపాలిటీకి చెల్లించినప్పటికీ నేటికీ ఇళ్లు అప్పగించకుండా లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు.

తమ ప్రభుత్వ హయాంలో మొదటి ఫేస్ లోని 4064 ఇళ్లు 95% పూర్తి చేసామని ఎలక్షన్ కోడ్ రావటంతో మిగిలిన 5% పనులు పూర్తిచెయ్యలేదన్నారు. ఇదే విషయం కొత్త కౌన్సిల్ ఏర్పడిన తరువాత అనేక సార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. కాని నేటికీ అక్కడ పనులు పూర్తి చెయ్యలేక పోవడం దారుణమన్నారు. తోట త్రిమూర్తులు గార్కి ఖాళీ ఉండదు కాబట్టి వారి కౌన్సిలర్లలో ఎవరిమీదనైన భాద్యత పెడితే వాళ్లు దగ్గర ఉంటే నెల రోజుల్లో అక్కడ పనులన్నీ పూర్తి అవుతాయని ఆరోజున చెప్పినప్పటికీ పట్టించుకోలేదన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ధర్నా వద్దకు వచ్చి లబ్దిదారులకు వారం రోజులలో ప్లాట్లు అప్పగిస్తామని, వడ్డీ రాయితీ గురించి పై అధికారుల దృష్టికి తీసుకువెల్తానని హామీ ఇవ్వటంతో ఎమ్మెల్యే ధర్నాను విరమించారు. ఇచ్చిన హామీ మేరకు ఫ్లాట్లను వారం రోజుల్లో లబ్దిదారులకు అప్పగించాలని, బ్యాంకు రుణాల వడ్డీ ఈ ప్రభుత్వమే భరించాలని లేదా మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొండా ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు

**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో 61,62 డివిజన్‌లకు సంబంధించిన 50 మంది టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు సమక్షంలో వైసీపీ, ఇతర పార్టీల నుంచి మానసా హోటల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా - తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. అనంతరం బోండా ఉమా మాట్లాడుతూ.. గత తెలుగుదేశం ప్రభుత్వం లో చదువుకున్న వారికి, కూలి పనులు చేసుకునేవారికి ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమ నిర్బందానికి వ్యతిరేకంగా ఈరోజు ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా ఈరోజు సుమారు సింగ్ నగర్ పరిసర ప్రాంతాలను కు చెందిన 50 మంది తెలుగుదేశం పార్టీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఉంటాయని తెలిపారు. ఈ సైకో ముఖ్యమంత్రిని గద్దె దించవలసిన అవసరముందని ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసికట్టుగా పనిచేయాలని పార్టీలకు అతీతంగా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వటం చూస్తుంటే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని సెంట్రల్ నియోజకవర్గంలో ఒక పక్కన తాను,ఇంకో పక్కన మా కుటుంబ సభ్యులు నిత్యం ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ప్రతి ఇంటికి వెళ్తుంటే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ప్రజల అష్టకష్టాలు పడుతున్నారని ఇంకొక 42 రోజులు మాత్రమే ఎన్నికలు ఉన్నాయి తప్పకుండా రానున్నది మన ప్రభుత్వం అని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ముందుచూపుతో తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి బోండా ఉమామహేశ్వరరావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## జగన్ రెడ్డి అబద్దాల పుట్ట బద్దలైంది

- వైసీపీలో సామాజిక న్యాయం గుట్టుని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి బయటపెట్టారు
- ఇంకా జగన్ సామాజిక న్యాయం అంటే ప్రజలు చీపుర్లతో తరుముతారు
- ప్రభుత్వంపై మండిపడ్డ వీరంకి వెంకట గురుమూర్తి, గంజాం రాఘవేంద్ర



**విజయవాడ (చైతన్యరథం):** వైసీపీ అనేది ఒక అబద్దాల పుట్ట అని తెలుగుదేశం పార్టీ ముందు నుండే చెబుతోంది. ఇప్పుడు జగన్ రెడ్డి పార్టీలోని నాయకులే ఒక్కొక్కరుగా బయటకొచ్చి గుట్టు బయటపెడుతున్నారు. తాజాగా వైసీపీలో సామాజిక న్యాయం నేతిబీరకాయలో నెయ్యి లాంటిదని ఆ పార్టీ ఎమ్మెల్సీ చెప్పడం సంతోషకరమని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్, బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు పదవులిచ్చి పెత్తనమంతా సొంత వారి చేతుల్లో పెట్టారు. బీసీలకు కనీసం గౌరవం లేదు. గతంలో వైవీ సుబ్బారెడ్డి ముందు మంత్రి వేణుగోపాల్‌ని మోకాలి దండ వేయించారు.

పెద్దిరెడ్డి ముందు నారాయణ స్వామిని నిలబెట్టారు. ఢిల్లీలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంపీలను గుమ్మం బయటే ఆపేశారు. ఇలాంటి జగన్ రెడ్డి ఇంకా వారిని ఉద్దరించానని మరోసారి ప్రజల్లోకి వచ్చి చెప్తే ప్రజలు చీపుర్లతో కొట్టడం తథ్యమని వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ గంజాం రాఘవేంద్ర హెచ్చరించారు. ఐదేళ్లుగా మూడు రాజధానుల ముచ్చట చెబుతూ ఎక్కడా ఇటుక కూడా వేయకుండా పాలించిన ముఖ్యమంత్రిగా జగన్ అత్యంత నీచ రికార్డు క్రియేట్ చేసుకున్నాడు. ఇలాంటి పాలన రాష్ట్రానికి అవసరమా? ఇలాంటి నాయకుడు అవసరమా? అధికారం కోసం ఏ గడ్డి అయినా కరవడం జగన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అప్పట్లో రిలయన్స్ పై నిందలేసి దాడులు చేయించాడు. అధికారంలోకి వచ్చాక అదే రిలయన్స్ వారికి పదవులిచ్చాడు. తన కోసం రాష్ట్ర మంతా పాదయాత్ర చేసిన చెల్లి, తల్లిని తరిమేసిన జగన్ రెడ్డి.. రాష్ట్రంలోని మహిళల్ని అక్క చెల్లెలు అనడం ఆశ్చర్యంగా ఉంది. 2024 ఎన్నికల పిక్చర్ జగన్ రెడ్డికి ముందే కనిపించింది. ఎంత మందిని మార్చినా, ఎన్ని ఎత్తుగడలు చేసినా.. మరో 60 రోజుల తర్వాత వైసీపీ కార్యాలయానికి టూలెట్ బోర్డు పెట్టడం తథ్యమని వీరంకి వెంకట గురుమూర్తి గౌడ్ గంజాం రాఘవేంద్ర చురకలంటించారు.

## నారా లోకేష్ సహకారంతో 70 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు



**మంగళగిరి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళ గిరి ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళలు సోమ వారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 46వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్ కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేద మహిళలందరికీ స్త్రీ శక్తి ద్వారా కుట్టుమిషన్లు అందజేస్తున్నారని అన్నారు. మహిళ అభివృద్ధికి కృషి చేస్తున్న నారా లోకేష్ మేలును మరువకుండా వచ్చే ఎన్నికలలో భారీ మేజార్టీతో గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. మాయ హామీలు ఇచ్చి జగన్ మహిళలను అన్ని రకాలుగా మోసం చేశారని విమర్శించారు. జగన్‌రెడ్డి పాలనలో 50 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఆసరా ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలను అన్ని రకాలుగా వంచించి వారి మాంగల్యాలు తెంచిన ఘనత జగన్‌కే సొంతమని ఎద్దేవా చేశారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి నాసిరకం మద్యం అమ్ముతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో సున్నా వడ్డీ రూ.5 లక్షలకు వర్తింపజేస్తే జగన్‌రెడ్డి దాన్ని రూ.3 లక్షలకు కుదించి మోసం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని పేదలం దరికీ 20 వేల ఇళ్లు, అసైన్డ్ మరియు ఇతర ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మాజీ జెడ్పీటీసీ దండమూడి శైలజ రాణి, తాడేపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, నియోజకవర్గ తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి మన్యంపల్లి కళ్యాణి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి కొమ్మా పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బాబు హయాంలో
# సామాన్యులకు బాసటగా సీఎం సహాయనిధి

- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం): అనారోగ్య బాధితులను ఆర్థికంగా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధిని ఒక వరంగా మార్చి వందలాదిమందికి ఉపయోగపడ్డామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా టీడీపీ హయాంలో సీఎం. సహాయనిధి ద్వారా ఉపశమనం పొందిన లబ్ధిదారులతో ఆయన 44వ సెల్ఫీ వీడియోను సోమవారం విడుదల చేశారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థిక స్తోమతకు మించి ఆపరేషన్లు, మెరుగైన చికిత్సలు పొందడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకున్న సందర్భాల్లో వారిని ఆర్థికంగా ఆదుకున్నామన్నారు. గుండె, ఊపిరితిత్తులు, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆధునిక చికిత్స కోసం పెద్దమొత్తాలను ప్రభుత్వం నుండి నేరుగా ఆయా ఆసుపత్రులకు మంజూరు చేయించామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బాధితులకు తనహయాంలో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా రూ 6.24 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. గుండె జబ్బులతో బాధ పడుతున్న చిన్నారులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించామన్నారు. వైద్య రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా, ఖరీదైన ఆధునిక వైద్యం సామాన్యులకు అందుబాటులో లేక అకాల మరణాలు పొందుతున్న నిరుపేదలకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ గొప్ప వరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాయదుర్గం నియోజవర్గంలో ఎంత మందికి సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నాడో చెప్పాలన్నారు. తెలుగుదేశం పాలనలో మాత్రమే పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రానికి మళ్లీ చంద్రబాబు పాలన చాలా అవసరమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సలు అందించిన ఏకైక వ్యక్తి చంద్రబాబేనని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలపై సీబీఐ విచారణ జరిపించాలి



- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్

తిరుపతి (చైతన్యరథం): తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో నమోదైన నకిలీ ఓట్లపై సీబీఐ విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు కీలకపాత్ర పోషించారని అన్నారు. ఉప ఎన్నిక సందర్భంగా నకిలి ఓట్ల సృష్టిలో ఉన్న పెద్దతలలు బయటకు రావడం లేదని, ఈ కేసులో ఐఏఎస్, మున్సిపల్ అధికారులు, పోలీసులు కేవలం సూత్రధారులు మాత్రమేనన్నారు. దీనివెనకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధన ప్రకారం ప్రజాప్రతినిధ్య చట్టం మేరకు క్రిమినల్ కేసు నమోదు చేసి... ఈ కేసును సీబీఐకి అప్పగించాలన్నారు. కొన్ని వేల నకిలీ ఓట్లు సృష్టించి వైసీపీ ఎంపీగా గెలవడం అనేది భారత రాజ్యాంగాన్ని అవహస్యం చేయడమే అవుతుందన్నారు. ప్రభుత్వాధికారులను బెదిరించి, భయపెట్టి వారి యూజర్ ఐడీ, పాస్ వార్డుతో పెద్దఎత్తున నకిలీ ఓట్లు సృష్టించారంటే ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ కేసులో సస్పెండ్ అయిన పోలీసులు, వీఆర్ వెళ్లిన అధికారులు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. నకిలీ ఓట్ల కుంభకోణంలో పెద్ద తలకాయల పాత్ర బయట రావాలంటే సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వద్ద మెప్పు కోసం అధికారులు ఇష్టమొచ్చినట్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని సప్తగిరి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కేసులో బూత్ లెవెల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పై అధికారులకు సహకరించారనే అనుమానం ఉందని వారిపై కూడా సీబీఐ విచారణ జరపాలన్నారు.

# రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని తరిమి కొట్టడానికి సిద్ధం

- వైసీపీ నాయకుల అవినీతిని బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నాం
- టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలేది లేదు
- కనగానపల్లి జయహో బీసీ సభలో పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులను తరిమికొట్టడానికి రాప్తాడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో జరిగిన జయహో బీసీ సభ.. పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఒక విజయోత్సవ ర్యాలీని తలపించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, కనగానపల్లి మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కనగానపల్లి మండల కేంద్రంలో జయహో బీసీ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్న బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా వందలాది మందితో కలిసి బైక్ ర్యాలీ చేపట్టగా... ఈ ర్యాలీని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రారంభించారు. అనంతరం జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ కార్యకర్తలైన భోగం లింగమయ్య, భోగం తిరుమలయ్య, భోగం పారేశమ్మ, భోగం అక్కమ్మ, భోగం దేవి, ఈడిగ వెంకట్రాముడు తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సునీత సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ... బీసీల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆ రోజు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేడు చంద్రబాబు, లోకేష్ వరకు బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. ఎంతో మంది బీసీలను చట్టసభలకు పంపిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనన్నారు. 2019 ఎన్నికల్లో బీసీలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల కోసం 53 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం వారు కూర్చునేందుకు కుర్చీ కానీ గది కానీ వాహనం కానీ ఇవ్వలేదని విమర్శించారు. అదే తెలుగుదేశం పార్టీ హయాంలో రుణాలు, పనిముట్లు అందించి బీసీలకు తోడ్పాటునందించామన్నారు. అనేకమందికి పదవులు కూడా ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీ దేనన్నారు. కానీ వైసీపీ హయాంలో మాత్రం నామమాత్రపు పదవులతో బీసీలను మోసం చేస్తూ కొంత మంది పెత్తనం సాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో బీసీలపై అత్యధికంగా కేసులు పెట్టారని మరి ముఖ్యంగా కనగానపల్లి మండలంలో బీసీలపై దాడులు, కేసులు ఎక్కువగా జరిగాయని సునీత ఆరోపించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐఏఎస్ లు, ఐపీఎస్ లు జైలుకు వెళితే ఇప్పుడు రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి హయాంలో ఎస్ఐలు, సిఐలు, అధికారులు సస్పెన్షన్ కు గురవుతున్నారన్నారు. ఎంపీడీవో కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయంలో లంచాలు లేకుండా పనిచేయడం లేదని విమర్శించారు. కొందరు అవినీతికి పాల్పడిన అధికారులను ఎక్కడున్నా వదిలేది లేదన్నారు. మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన పోలీసులను అధికారులను క్షమించేది లేదన్నారు. అధికారం వచ్చిన తర్వాత వారిపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందని హెచ్చరించారు. కష్టకాలంలో కూడా పార్టీని వదలకుండా చాలామంది తెలుగుదేశం పార్టీలో ఉన్నారని అలాంటి వారిని ఎప్పటికీ మర్చిపోమన్నారు.

**సీఎం జగన్ దేనికి సిద్ధమో సమాధానం చెప్పాలి**

రాప్తాడు వేదికగా సీఎం జగన్ సిద్ధం సభకు వస్తున్నారని అసలు జగన్మోహన్ రెడ్డి దేనికి సిద్ధంగా ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారా.. లేక మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీ సభలకు జనాన్ని తరలించేందుకు స్కూళ్లకు సెలవులు ప్రకటించడం ఆర్టీసీ బస్సులు రద్దు చేయడం వంటి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రాప్తాడు నుంచి ప్రజలు ఈ సభకు రావాలని ఒత్తిడి చేస్తే ఎవరు వెళ్లాల్సిన అవసరం లేదని సునీత సూచించారు. సీఎం జగన్ ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉంటే తాము కూడా మీ అవినీతి అక్రమాలను బయట పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని సునీత హెచ్చరించారు. అక్కడ సీఎం జగన్ ని, ఇక్కడ రాప్తాడులో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే ప్రకాష్ రెడ్డి అవినీతి అక్రమాలను బయట పెట్టడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల అండ చూసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులు పోలీసులను జైలుకు పంపడానికి మేము కూడా సిద్ధంగా ఉన్నామని సునీత అన్నారు. ఇటు రాప్తాడు అటు ధర్మవరంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా సునీత విజ్ఞప్తి చేశారు. మీరు ఇప్పటివరకు చూసిన పరిటాల సునీత వేరు ఇకనుంచి చూడబోయే పరిటాల సునీత వేరు అని ఉద్వేగంగా మాట్లాడారు...

## ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తమా : దొమ్మలపాటి




- విపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

మదనపల్లి (చైతన్యరథం) : నియోజకవర్గం, మదనపల్లి పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట, యాత్రా-2 డైరెక్టర్‌కి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ పై రెండు ఎకరాల భూమిని కేటాయించటం వ్యతిరేకిస్తూ విపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తనకి కావాల్సిన వారికి తననీ పొగిడి తనని మెప్పించిన వారికి ప్రభుత్వ భూములను కరపత్రాలు పంచినట్టు పంచేస్తునారని, హార్సిలీ హిల్స్ పై ప్రైవేట్ వ్యక్తులకు భూములు ఇవ్వటం తగదని అలా ఇవ్వటానికి వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మీ కాలనీ అభివృద్ధి చేస్తా .. ఒక్కసారి సహాయం చేయండి

- బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో - పుట్టా

మైదకూరు (చైతన్యరథం): ఖాజీపేట మండలం ఖాజీపేట పంచాయతీ నందిపాడు కాలనీలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి ఆరు పథకాల గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ కాలనీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని మీ కాలనీలో బడి, గుడి, త్రాగునీటి సమస్య లేకుండా చేస్తానని గడప గడపకు తిరుగుతూ హామీ ఇవ్వడం జరిగినది. ఈ గ్రామంలోని ప్రజలు నా దృష్టికి స్మశాన వాటిక లేదని తేవడం జరిగింది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే మీ ఊరికి స్మశానం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

అంతేకాకుండా మపార్టీ అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ మహాశక్తి పథకం కింద స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణం మరియు ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల ఇవ్వడం జరుగుతుందని వివరించడం జరిగింది.

అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి గ్రామానికి సురక్షితమైన త్రాగునీరు ఇంటింటికి కొలాయి పథకం కింద అందిస్తామని తెలియజేయడమైనది.

రాబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది.

కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా.ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జు సుబ్బయ్య వీరయ్య, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ బి ఎస్ శ్రీనివాసులు . ఖదీర్ .వెంకటయ్య, కేకే బ్రదర్స్, నాగ శివరెడ్డి, ప్రతాప్, చిన్న,చిన్న , పుల్లయ్య నాయుడు, పిచ్చినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# తెలుగు ప్రజల గుండెల్లో గల్లా జయదేవ్‌ది సుస్థిర స్థానం

- ఉత్తమ పార్లమెంటేరియన్‌గా చెరగని ముద్ర వేశారు
- గుంటూరు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసిన రావిపాటిసాయికృష్ణ

**గుంటూరు / ఢిల్లీ (చైతన్యరథం):** తెలుగు ప్రజల గుండెల్లో గల్లా జయదేవ్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఆయన చెరగని ముద్రవేశారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. 17వ లోక్‌సభ పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్‌ను దేశరాజధాని ఢిల్లీలోని అశోకా రోడ్డు (50)లోని గల్లా నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి గుంటూరు ప్రజల తరుపున జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... 2014-2024 వరకు పదేళ్ల పాటు ఏపీ ప్రజాగళాన్ని తన గళంగా దేశ రాజధానిలో పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు కోసం ఏపీ హక్కుల సాధనకై వీరోచిత పోరాటం చేశారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ తెచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేఖంగా రాష్ట్రానికి అమరావతి మాత్రమే ఏకైక రాజధానిగా కేంద్రం గుర్తించే విధంగా కృషి చేశారని అన్నారు. స్వతంత్ర సమరవీరుల కుటుంబం నుంచి వచ్చిన జయదేవ్... అమరావతి రాజధాని పరిరక్షణ మహెూద్యమంలో రైతుల పక్షాన వీరోచిత పోరాటం చేశారని, పోలీసుల లాఠీలను సైతం లెక్కచేయక... అసెంబ్లీని ముట్టడించారని అన్నారు. అమరావతి రాజధాని రైతుల ఉద్యమానికి పలు దఫాలుగా వివిధ రూపాల్లో రూ.40 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారని అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో ఎంపీ నిధుల ద్వారా పార్లమెంట్ పరిధిలో ఎన్నో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, పల్లెల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలతో గుంటూరు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములయ్యారని అన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వేచి ఉండేందుకు వీలుగా వెయిటింగ్ హాల్ ను తన



సొంత నిధులు కోటి రూపాయాలతో పాటు... ఎంపీ నిధుల నుంచి మరో రూ.25 లక్షలు కేటాయించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు. కోవిడ్ సమయంలో రాజన్న ట్రస్ట్ ద్వారా సొంత నిధులు రూ.5 కోట్లు ఖర్చు చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయాలు నగదు కేటాయించారని అన్నారు. ఎన్ - 95 మాస్క్ లు, శానిటైజర్లు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసి సామజిక బాధ్యతను చాటుకున్నారు. గుంటూరు జిల్లా ప్రజలకు నగరంలోనే పాస్ పోర్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేసేవిధంగా తోడ్పడటమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రజలు విద్యార్థులు ఎటువంటి ఆపదలో చిక్కుకున్న విదేశాంగ మంత్రిత్వశాఖ ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. రాజకీయ వేధింపులతో వ్యాపారాలను దెబ్బతీసే విధంగా బెదిరింపు రాజకీయాలతో అధికార పార్టీ ఒత్తిడి తీసుకురావడంతో రాజకీయల నుంచి హుందాగా తప్పుకున్నారని సాయికృష్ణ పేర్కొన్నారు.

## పట్టిసీమతో గన్నవరం మెట్టప్రాంతం సస్యశ్యామలం

- గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు
- వేలేరులో ఘనంగా బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సోమవారం సాయంత్రం బాపులపాడు మండలం శేరినరసన్నపాలెం గ్రామ శివారు ముందడుగు కాంప్లెక్స్, వేలేరు గ్రామాల్లో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందడుగు కాంప్లెక్స్ ప్రాంతంలోని ఇంటింటి ప్రచారం చేపట్టి సూపర్ సిక్స్ అంశాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు వేలేరు గ్రామంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... పట్టిసీమ ద్వారా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి 2015 నుంచి 2019 వరకు 358 టి.యం.సీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు అందించడం వలన కృష్ణాడెల్టా పరిధిలోని 13 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా భారతదేశ జీడీపీలో కృష్ణా జిల్లా 2వ స్థానంలో నిలిచిందని పట్టిసీమ వలన గత తెలుగుదేశం ప్రభుత్వంలో గన్నవరం మెట్ట ప్రాంతంలోని 30వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వలన గోదావరి జలాలు గన్నవరం మెట్ట ప్రాంతానికి సక్రమంగా అందలేదని తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంపాపురం దగ్గర పోలవరం నుంచి ఏలూరు కాలువకు గోదావరి జలాలను అందించే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాపులపాడు గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట ప్రాంతంలో ఉన్న చెరువులన్నింటికి ఒక ప్రణాళిక ప్రకారం సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ-జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమ్మఒడి పేరుతో జగన్ దగా తల్లికి వందనం పేరుతో చంద్రన్న భరోసా

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు (చైతన్యరథం):** అమ్మఒడి పేరుతో జగన్ దగా చేస్తే... తల్లికి వందనం పేరుతో చంద్రన్న భరోసా ఇస్తున్నారని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు. సోమవారం పెదపాడు మండలం ఏపూరులో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ గతంలో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు చింతమనేని సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలకు ముందు సీఎం జగన్ తన పాదయాత్రలో జగన్ అమ్మఒడి పేరుతో చదువుకునే ప్రతి బిడ్డకి ఏడాదికి రూ.15వేలు సాయం అందిస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇంటిలో ఒక బిడ్డకే ఇస్తాను అని మాట మార్చి, నమ్మి ఓట్లు వేసిన తల్లులందరిని మోసం చేసాడని అన్నారు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారికి ప్రతి ఒక్కరికీ కూడా ఏడాదికి రూ.15వేలు అందించబోతున్నారని, వీటితో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నారని అన్నారు. మోసం చేసి గద్దె నెక్కిన జగన్‌ని రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి, టీడీపీ - జనసేన కూటమికి అండగా నిలబడి భారీ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇన్చార్ గుత్తా అనిల్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, తాతా సత్యనారాయణ, పార్లమెంట్ సెక్రటరీ మోరు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి విజయం తథ్యం

- ముత్తుముల అశోక్‌రెడ్డి

**గిద్దలూరు (చైతన్యరథం):** ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీకి దిగేందుకు అభ్యర్థులు సైతం కరువయ్యారని నియోజకవర్గ టీడీపీ నేత ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం గిద్దలూరుకు చెందిన పలువురు ఎస్సీ కుటుంబాలు ముత్తుముల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం జగన్ ఓ సైకో అని ఆయన్ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలపై 45 రకాల పన్నులు వేసిన చెత్త సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని మండిపడ్డారు. నాలుగేళ్ల పాలనలో తన బిడ్డకు ఉద్యో గం వచ్చిందని ఏ తల్లి అయినా చెప్ప గలదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఇచ్చే 10 రూపాయిలు మాత్రమే కనిపిస్తోంది కానీ.. దోచుకునే రూ. 100 గురించి ఎవరి తెలియదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించి టీడీపీని గెలిపించాలని ముత్తుముల కోరారు.

## నిరుద్యోగుల్ని మోసం చేయడానికే డీఎస్సీ నోటిఫికేషన్

- జగన్ చావు తెలివితేటలను తిప్పికొట్టేందుకు యువత సిద్ధం
- ప్రభుత్వంపై కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం

**గుంటూరు (చైతన్యరథం):** గడిచిన నాలుగేళ్ల 10 నెలల కాలంలో గుర్తుకు రానీ నిరుద్యోగులు... ఎన్నికలకు రెండు నెలల ముందు గుర్తుకురావడం విచిత్రంగా ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల్ని మరోసారి మోసం చేసేందుకే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని... జగన్ చావు తెలివితేటలను తిప్పికొట్టేందుకు యువత సిద్ధంగా ఉందని అన్నారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ రెడ్డి ఎన్నికలల్లో "ఏటా జాబు క్యాలెండర్ హామి మరచి" లక్షలాది మంది యువతను మోసం చేశాదని ఆరోపించారు. డీఎస్సీ, టెట్ అభ్యర్థుల అర్హత వయస్సు 47 సంవత్సరాలకు పెంచాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని కోవెలమూడి డిమాండ్ చేశారు. డీఎస్సీ, టెట్ పరీక్షలకు కేవలం 35 రోజుల సమయం మాత్రమే ఉందని ఇది చాల తక్కువ సమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు.



తక్కువ సమయం ఉండడం వలన నిరుద్యోగులు టెట్, డీఎస్సీ రెండు పరీక్షలకు సన్నద్ధం అవ్వడం కష్టమైన పని అన్నారు. గత ప్రభుత్వాలు టెట్ పరీక్షల ఫలితాలు వచ్చిన అనంతరం డీఎస్సీ పరీక్ష 90 రోజుల నుంచి 150 రోజుల సమయం ఇచ్చేదని, నాడు డీఎస్సీ, టెట్ పరీక్షలకు ఒకేవిధమైన సిలబస్ ఉండేదని, కానీ నేడు మూడు వేరు వేరు సిలబస్ లు ఉండటంతో సమయం సరిపోదన్నారు. కనీసం రెండు పరీక్షలకు మధ్య 120 రోజులు సమయం ఇవ్వాలని కోరారు. గతంలో అసెంబ్లీ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్రం మొత్తం మీద 18,520 టీచర్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వమే స్పష్టం చేసిందని, కానీ నేడు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతూ 40 శాతం మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గమన్నారు.

## బీసీలకు వెన్నుదన్నుగా నాడు ఎన్టీఆర్ - నేడు చంద్రన్న

- డాక్టర్ కొమ్మాలపాటి

**పెదకూరపాడు (చైతన్యరథం) :** బీసీలకు వెన్నుదన్నుగా అనాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు నాయుడు ఉన్నారని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జి డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి అనే కార్యక్రమంలో కోనూరు బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బీసీలకు వెన్నుదన్నుగా అనాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబుని ఆయన అన్నారు. ఒక్క అవకాశమని పదవిలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ సోదరులకు తీరని అన్యాయం చేశారని ఆయన ధ్వజమెత్తారు. సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలా కుతలం చేసి బీసీలకు ఉపాధి అవకాశాలను అభివృద్ధి లేకుండా చేసిన జగన్ రెడ్డికి రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వారిని కోరారు. ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు పరచకుండా 55 నెలలో నియంత పాలనలో బీసీలపై



దాడులు చేయించి వారిని ఆర్థికంగానే కాకుండా మానసికంగా దెబ్బతీసే ప్రయత్నం చేశాడని ఆయన అన్నారు , బీసీల ప్రగతి తెలుగుదేశం తోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తు, వైసీపీ అసమర్థ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు రక్షణచట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలవాలని నిర్ణయించింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులు అక్రమ కేసులను పెట్టే అవినీతిమంతమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద నింపాలని నాయకుల కోరారు.

# భారీ మెజార్టీ సాధించబోతున్నాం..!!

- సరికొత్త చరిత్ర సృష్టిదాం..!!
- దొంగ, బోగస్ ఓట్లు పై చర్యలు ఇంకెప్పుడు?
- యాత్ర 2 దర్శక, నిర్మాతకు రూ.20 కోట్ల ప్రభుత్వ భూమి దారాదత్తం చేస్తారా...?
- ఇంటింటి ప్రచారంలో పులివర్తి నాని



**చంద్రగిరి (చైతన్యరథం):** వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని, ఒక్క అవకాశం అంటే నమ్మి ఓట్లు వేసిన ప్రజలు ఈ ప్రభుత్వం మాకొద్దు మహాప్రభో అంటున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 30 ఏళ్లుగా చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టలేదని ఈసారి "వైనాట్ చంద్రగిరి" అనే నినాదం క్యాడర్ లో బలంగా ఉందన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను తీవ్ర స్థాయిలో నెలకొందని పులివర్తి నాని అన్నారు. నా కుటుంబం.. నా ప్రజలు అంటూ కబుర్లు చెప్పే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనుమరుగయ్యారని ఆరోపించారు.

పదవుల పాకులాటలో నియోజకవర్గాన్ని, సమస్యలను గాలికి వదలేశారని మండిపడ్డారు. ప్రతి గడప తిరుగుతుంటే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వం ఉండే వ్యతిరేకత అర్థం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని ఈసారి భారీ మెజార్టీ సాధించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి మెజారిటీ చరిత్రలో నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇబ్బడిముబ్బడిగా దొంగ, బోగస్ ఓట్లు నమోదవుతున్నాయని గత 7, 8 నెలలుగా పోరాటం చేస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో బాధాకరం. దొంగ ఓట్లు గుర్తించి, ఆధారాలు సమర్పించినా చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. తిరుపతి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపుకు సహకరించిన అధికారులు ఒక్కొక్కరుగా సస్పెండ్ అవుతున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న దొంగ ఓట్లు పై తహశీల్దార్లు, ఆర్డీవో , కలెక్టర్, ఎన్నికల ప్రత్యేక అధికారికి ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఇకనైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కష్టపడి చదివి గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అధికారులు ఇలా అవినీతి రాజకీయ నాయకుల చేతుల్లో పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

**యాత్ర 2 దర్శక, నిర్మాతకు రూ.20 కోట్లు ప్రభుత్వ భూమి దారాదత్తం చేస్తారా...?**

ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన హార్సిలీ హిల్స్ లో యాత్ర-2 దర్శక బినిర్మాత మహీ వి.రాఘవకు రూ.20 కోట్లు విలువైన రెండు ఎకరాలు ప్రభుత్వ భూమి కట్టబెట్టేందుకు జగన్ సర్కారు ప్రయత్నిస్తుందని పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనను జగన్ రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేపడుతానని అన్నారు.

## బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

- మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు (చైతన్యరథం):** పట్టణం 17వ వార్డు నందు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ టీడీపీ కుటుంబ సభ్యులతో కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన వెంటనే అందించే సంక్షేమ పథకాలు, వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనను వివరించారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయని పేద ప్రజలు నిత్యవసర సరుకులు కొనాలంటే షాక్ కొట్టే విధంగా ధరలు పెంచారని మండిపడ్డారు. మహిళలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని, ఎన్నికల సమీపిస్తున్న వేళ జగన్ రెడ్డి నా బీసీ, ఎస్సీ,ఎస్టీలంటూ కొత్త నాటకాలాడుతున్నాడని ప్రజలు గ్రహించాలని కోరారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బాబు పాలనలో రాష్ట్రం మరియు యువత భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు... ఈ కార్యక్రమం లో పవన్ కుమార్ గౌడ్,అనిల్ గౌడ్, వార్డు నాయకులు.. మునయ్య, చిప్పగిరి ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అసమర్థత వల్లే రాష్ట్రం అప్పులపాలు

- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్ (చైతన్యరథం):** వైసీపీ అసమర్థ పాలన వలనే ఆంధ్ర రాష్ట్రం అప్పులపాలయ్యిందని, వైసీపి అరాచక పాలన స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మన్నే సుబ్బారెడ్డి అన్నారు. మండలం, గోసానిపల్లె, చింతలపేట గ్రామాలలో "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం (డోర్ టు డోర్) డోన్ మండలం టీడీపీ అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి హాజరయ్యారు. గోసానిపల్లె, చింతలపేట గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...**

వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధమని జగన్ రెడ్డి, వైసీపీ నేతలు చెబుతుంటే మరోవైపు ప్రజలు కూడా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ రెడ్డి అహంకారానికి, వైసిపి అరాచక పాలన స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారని అన్నారు. ఆంధ్రరాష్ట్రన్ని నాశనం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని, గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తచేయలేదని , అదే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చుంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తయేవని అన్నారు. టీడీపీ హయాంలో ఉచితంగా దొరికే ఇసుక ఇపుడు సామాన్యునికి అందనంత ధరకు చేరిందని అన్నారు. అసమర్థ పాలన వలన అప్పులు పెరిగి ,వాటికి వడ్డీలు భారీగా పెరిగి ఆ భారం ప్రజలపై పడుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్నికి బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర భవిష్యత్తుకు యువతే ఆధారం

- తెలుగు మహిళా నేత డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి

**పాలకొల్లు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందని తెలుగు మహిళా నేత డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి అన్నారు. నియోజకవర్గ శాసన సభ్యులు డా. నిమ్మల రామానాయుడి సూచనల మేరకుపాలకొల్లు జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువతకు ఓటు ప్రాముఖ్యతను రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు తెలుగు మహిళా నేత డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి వివరించారు.




ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును తన సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడి కి కాకుండా అహర్నిశలూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడికి వినియోగించు కోవాలన్నారు .

ఆంధ్ర ప్రదేశ్ ఈ ఐదేళ్ళలో 30 ఏళ్ళు వెనక్కి వెళ్ళిందని, మహిళలకు రక్షణ మృగ్యమైందని, దళితులకి న్యాయం అందని ద్రాక్ష అయిందని, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విచ్చలవిడిగా లభ్యమవుతున్న గంజాయి యువత శక్తిని నిర్వీర్యం చేస్తోందని, కాబట్టి యువత తమ బాధ్యతను ఓటు అనే ఆయుధం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సరియైన నాయకుడి ని ఎన్నుకునే సమయం ఆసన్నమైందని , తమ మొదటి ఓటును సక్రమంగా వినియోగించు కోవాలని డా. రాజ్యలక్ష్మి విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో పల్లూరి మాధురి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు .

## పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే వారికి తగిన గుర్తింపు

- జమ్మలమడుగులో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు

**జమ్మలమడుగు (చైతన్యరథం):** పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసే వారికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఎర్రగుంట్ల మండలం,



కలమళ్ళ గ్రామంలోని కృష్ణనగర్ పరిధిలో చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం వైసీపీకి చెందిన పలువురు మహిళలు భూపేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆయన.. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. పాత, కొత్త కలయికతో జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న బూతుపురాణం!



మన్నవ సుబ్బారావు

రేపు జరగబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ పార్టీ అభ్యర్థులను వినూత్నంగా ఎంపిక చేస్తున్నారు. గతంలో ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సమయంలో అభ్యర్థులను ఎంపిక చేసేప్పుడు కొన్ని మార్గదర్శకాలను పాటించేవారు. ఆయా అభ్యర్థుల విద్యా అర్హత, కుటుంబ నేపథ్యం, ఆ ప్రాంతంలో సామాజిక సేవలో వారి పాత్ర, సమాజంలో వారికి ఉన్నటువంటి పేరు, ప్రతిష్టలను పరిగణనలోకి తీసుకునేవారు. కానీ జగన్ రెడ్డి అభ్యర్థులను ఎంపిక చేసిన విధానం ఇందుకు భిన్నంగా ఉంది. ఇప్పటివరకు పార్లమెంట్ సభ్యులుగా, శాసన సభ్యులుగా ఉన్నవారిని కొనసాగించడం కోసం కొన్ని నియమ నిబంధనలను పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో ఎంతవరకు అభివృద్ధి చేశారో, ఏ మేరకు ప్రజలతో మమేకం అయ్యారు, ఆయా నియోజకవర్గాల్లో వారికున్న పేరు ప్రతిష్టలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. వారి నేరనేపథ్యం, ఆయా అభ్యర్థులు ఎన్నిసార్లు ప్రతిపక్ష నేతలను తిట్టారు, ఎంతమంది ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టారు, ఎంతమందిని కొట్టారు, కొట్టించారో చూస్తున్నారు. వాటినే అర్హతలుగా భావిస్తున్నారు. అలా తిట్టకపోయినా, కొట్టకపోయినా వారికి టికెట్లు ఇవ్వడం లేదు.

అలాగే గతంలో కలెక్టర్లను కూడా బాగా తిట్టమని, పోలీసులను బాగా కొట్టమని బహిరంగంగానే ఆయా సమావేశాల్లో ఆదేశాలు జారీ చేశారు. కొట్టకపోయినా, తిట్టకపోయినా వారు ముఖ్యమంత్రి కృపకు పాత్రులు కాలేరు. ఉన్నతాధికారులు ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి పోవాలన్నా, ఆయాచితంగా అర్హతలకు మించి ప్రమోషన్లు రావాలన్నా బూతులు బాగా తిట్టాలి, కొట్టాలి అని సూత్రీకరించారు. తన సొంత పత్రిక విష పుత్రికలో అడ్డగోలుగా రాస్తున్న నీచపు రాతలు, అసత్యాలు, అర్ధసత్యాలను వండి వారిస్తున్నా జగన్ రెడ్డి తృప్తిపడుతున్నట్లు లేదు. అందుకే కొత్తకొత్త ప్రయోగాలు చేస్తున్నారు. తానేదో మంచి చేస్తున్నట్లు, దానిని వక్రీకరించి ఈనాడు, ఆంధ్రజ్యోతి విషపు రాతలు రాస్తున్నాయని, కొన్ని టీవీ ఛానళ్లు మంచిని చెడుగా చూపిస్తున్నాయని దుష్టచతుష్టయంతో పోలుస్తూ ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో వాపోయారు. తనకు తాను అర్జునుడిగా పోల్చు కుంటూ ఈ విషపు వ్యవస్థతో యుద్ధం చేస్తున్నానని నిర్వేదంతో, నిరాశ, నిస్పృహలతో మాట్లాడుతున్నారు. జగన్ రెడ్డి విషపు కౌగిలిలో ప్రజాస్వామ్యం బందీయై రాష్ట్ర ప్రజానీకం కన్నీరు పెట్టుకుంటుందన్న వాస్తవాన్ని గుర్తించలేకపోతున్నాడు.

వ్యవస్థలన్నింటినీ తన గుప్పిట్లో పెట్టుకుని జగన్ రెడ్డి పౌరుల ప్రాథమిక హక్కులను హరించివేస్తున్నారు. సకల శాఖ మంత్రి సజ్జల ఆజ్ఞలను శిరసా వహిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న అనేకమంది ఉన్నతాధికారులు ప్రతిరోజూ కోర్టు బోనుల్లో ముద్దాయిలుగా నిలబడి చీవాట్లు తింటుతున్నారు. టికెట్లు ఇచ్చే సమయంలో బూతులు తిట్టడంలో వారి సామర్థ్యానికి పరీక్షలు పెడుతున్నారు. అందులో ఉత్తీర్ణులైన వారికి టికెట్లు ఇస్తున్నారు. వారికి ఎలా తిట్టాలో, ఎలా కొట్టాలో ఆయన ఆస్థానంలో ఉన్న బూతు పురాణంలో పీహెచ్ డీ చేసిన నిష్ణాతులైన కొడాలి నాని, జోగి రమేష్, విజయసాయిరెడ్డి లాంటి వారితో శిక్షణ ఇప్పిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కరుడుగట్టిన ఫ్యాక్షనిజానికి, నియంతృత్వ భావజాలాన్ని పుణికి పుచ్చుకున్న జగన్ రెడ్డికి మాత్రమే ఇలాంటి తుచ్ఛమైన ఆలోచనలు వస్తుంటాయి.

జగన్ రెడ్డి నిజాలు మాట్లాడటం ఎప్పుడో మర్చిపోయారు. చెప్పేదొకటి, చేసేదొకటి. ఇన్ని అబద్ధాలు మాట్లాడిన వ్యక్తి, ఇన్నిసార్లు మాటతప్పి మడమతిప్పిన వారు భారతదేశ రాజకీయ చరిత్రలో మరొకరు కనిపించరు. పత్రికలు, ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు ప్రభుత్వ తప్పిదాలపై నిర్మాణాత్మకమైన విమర్శలు, సూచనలు చేస్తే.. వాటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ తప్పులను సవరించుకోకపోగా.. వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొంతమంది మంత్రులు, ఉన్నతాధికారులు తమ స్థాయిని మరచి, తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి ముఖ్యమంత్రి భజన చేయడం వల్ల ఇలాంటి దౌర్భాగ్యపు పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి.

ప్రతిపక్షాలపై బాగా విమర్శలు చేయాలని, ఎదురుదాడి చేయాలని గతంలో ఏ ముఖ్యమంత్రి బాహాటంగా ఇలాంటి సూచనలు చేయలేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ రెడ్డే రెచ్చగొడుతూ దాడులకు ప్రోత్సహించడంతో మంత్రులు, ఉన్నతాధికారులు ఉచ్ఛనీచాలు మరచి బరితెగించి మాట్లాడుతున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించడానికి, ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ఆయా మంత్రులు, ఉన్నతాధికారులు పనిచేయాల్సింది పోయి బూతులు, తిట్లు ప్రాక్టీసు చేస్తున్నారు. అంగన్ వాడీలు, మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికులు, ఆశావర్కర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే వారి ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. జగన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోమంటే అక్రమ కేసులు పెడుతున్నారు.

అమరావతిలో రాజధాని నిర్మిస్తామంటే రైతులు ఉదారంగా తమ భూములు ఇచ్చారు. ఇప్పుడేమో వారిని హింసిస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, నిలదీసినా అక్రమ కేసులు పెట్టి, అరెస్ట్ లు చేసి నిర్బంధిస్తున్నారు. నిజాలు నిర్భయంగా మాట్లాడిన సొంత పార్టీ ఎంపీని సైతం అత్యంత పాశవికంగా చావగొట్టారు. కరోనా సమయంల మాస్క్ లు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై నగ్నంగా నిలబెట్టి బేడీలు వేశారు. అతని చావుకు కారణమయ్యారు. రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛను, పౌరుల స్వేచ్ఛను హరించివేస్తున్నారు.

తాము చేసే అరాచకాలకు వంత పాడే పోలీసు ఉన్నతాధికారులకు జగన్ రెడ్డి ప్రమోషన్లతో పాటు కీలకస్థానాల్లో పోస్టింగ్ లు ఇచ్చారు. ఎస్ బాస్ అనే పలువురు ఐపీఎస్ లను ఎంపిక చేసి... వారిని ఎన్నికల్లో తమకు అనుకూలంగా వినియోగించుకోవాలని చూస్తున్నారు. ప్రతిపక్షాలను అణచివేయడం, ఎన్నికల్లో జగన్ రెడ్డి అక్రమాలకు సహకరించడమే వీరిపని. రిశాంత్ రెడ్డి, ప్రకాశంలో పరమేశ్వర రెడ్డి, ఇంటెలిజెన్స్‌లో ఆనంద్ రెడ్డి తో పాటు విపక్ష నేతలపై గురిపెట్టేలా రఘురామిరెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు తన నియోజకవర్గం కుప్పం వెళ్లకుండా అడ్డుపడిన ఉన్నతాధికారి రిశాంత్ రెడ్డిని ఎర్ర చందనం టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేసినట్లు చూపిస్తున్నా.. ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడమే అసలు లక్ష్యం. చిత్తూరు జిల్లాకు ఎస్పీగా వచ్చిన జాషువా కృష్ణా జిల్లాలో అధికార పార్టీ పట్ల వీరవిధేయత చాటుకున్నారు. పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు ఉన్నా.. ఆయనను అక్కడే కొనసాగిస్తున్నారు. ఏకపక్షంగా పనిచేస్తూ, తాము చెప్పిన వారిని చితకబాదుతూ, సంస్కారహీనంగా బూతులు మాట్లాడే ఉన్నతాధికారులకు మంచి పోస్టులు దక్కాయి.

కేంద్ర సర్వీసు ల్లో ఉన్న కొల్లి రఘురామి రెడ్డిని కావాలనే నిఘా విభాగానికి తీసుకువచ్చారు. చంద్రబాబును అరెస్టు చేసిన ఈయనకు ఏకంగా డీజీ ర్యాంకు చీఫ్ పోస్టు ఇచ్చారు. మాజీ మంత్రి నారాయణకు చెందిన మెడికల్ కాలేజీతో పాటు ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేయించి భయభ్రాంతులకు గురిచేశారు. కర్నూలు డీఐజీగా నియమితులైన విజయారావు నెల్లూరు ఎస్పీగా ఉంటూ వైసీపీ నేతలకు సహకారం అందించారు. అదే రేంజ్ డీఐజీగా నియమితులైన విశాల్‌గున్నీ గుంటూరు జిల్లా ఎస్పీగా ఉన్నప్పుడు అమరావతి దళిత రైతులపై అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారు. ఎస్పీ అన్బురాజన్ వివేకా హత్యకేసులో నిందితుడిని విచారించేందుకు సీబీఐ అధికారులు తీసుకెళుతుంటే, వారిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. దీంతో అనంతపురం ఎస్పీగా మరోసారి నియమించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డి రుణం తీర్చుకోవడానికి పోలీసు బాసులందరూ సిద్ధంగా ఉన్నారు.

ఉద్యోగ ధర్మాన్ని విస్మరించి.. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో ఓట్ల అక్రమాలకు పాల్పడిన పోలీసులపై ఈసీ చర్యలు తీసుకుంది. ఇప్పటికే ఐఏఎస్ అధికారి గిరీషా, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోగా.. ఇప్పుడు ఇద్దరు సీఐలు, ఓ ఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. గత, ప్రస్తుత అలిపిరి సీఐలను వీఆర్‌కు బదిలీ చేశారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన చంద్రమౌళీశ్వర్ రెడ్డిపైనా ఈసీ వేటు వేసింది. జగన్ రెడ్డి పైశాచిక ఆనందం, ఆయన మెప్పు కోసం నీచంగా దిగజారి అడ్డగోలు పనులన్నీ చేస్తూ పలువురు అధికారులు అడ్డంగా దొరికిపోతున్నారు. తిట్టిన పార్టీ నేతలకు ఏ విధంగా ఉన్నతపదవులు ఇస్తున్నారో అధికారులకు కూడా మేలు చేస్తున్నారు. బూతులు మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులను, అరాచకాలకు పాల్పడుతున్న పోలీసు ఉన్నతాధికారులను ప్రజలు గమనిస్తున్నారు. వారికి ఏవిధంగా శిక్ష పడిందో నేతలకు కూడా అదే గతి పడుతుంది. నిబంధనలు అతిక్రమించి జగన్ రెడ్డికి మేలు చేసేవారికి గుణపాఠం తప్పదు.

# జాబ్ క్యాలెండర్ ఏదీ జగన్మోహన్రెడ్డి గారూ...

- మెగా డిఎస్సీ ప్రకటించమంటే అరెస్టులా...
- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుదని గత ఎన్నికల ముందు చెప్పిన జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించకుండా యువతను మోసం చేశారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు.

అశోక్ నగర్ లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో సోమవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని ముగ్గురుకి చిరువ్యాపారాలు నిర్వహించుకునేందుకు 25 వేల రూపాయాలు విలువ చేసే మూడు సైకిళ్ళను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీలు భర్తీ చేస్తానని చెప్పిన జగన్మోహన్రెడ్డి నాలుగేళ్లలో ఒక్క జాబ్క్యాలెండర్ కూడా ప్రకటించలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అరకొరగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించాలని, అభ్యర్థుల వయస్సును పెంచాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు కోరుతుంటే వారిని బలవంతంగా అరెస్టు చేస్తున్నారని చెప్పారు. ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతున్నారని చెప్పారు. జగన్మోహన్రెడ్డి పాలనలో అన్ని మోసాలేనని, చెప్పేదొకటి చేసేది మరోకటి అని అన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి టీడీపీని గెలుపించుకోవాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబునాయుడు వల్లనే సాధ్యమన్నారు.

కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు తోడుగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో అనేక మంది సహాయ కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అరకొరగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, అందువల్లనే నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో నియోజకవర్గ ప్రజలకు సహాయం చేస్తూ అండగా నిలబడ్డారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నుంచి సహాయం పొందని కుటుంబం అంటూ లేదని అన్నారు. ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ గెలిచిన రోజు నుంచి లక్షలాది రూపాయాలను ప్రజలకు సహాయ కార్యక్రమాల ద్వారా ఖర్చుచేస్తున్నారని, నియోజకవర్గంలోని ప్రజలకు ఏదైనా సహాయం కావాలంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు



ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో గద్దె రామమోహన్ గెలుపును ఎవ్వరూ ఆపలేరని, 50 వేల ఓట్ల మెజార్టీతో గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా గెలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమములో మాదాల చినతల్లి, పేరేపి ఈశ్వర్, కిలారి శ్రావణ్, చలసాని రమణ, పఠాన్ హయత్ ఖాన్, మొకర అప్పలనాయుడు, గద్దె రమేశ్, బావరాజు నాని తదితరులు పాల్గొన్నారు.



# అదిరిపోయే అప్‌డేట్

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా క్రిష్ దర్శకత్వంలో వస్తున్న పీరియాడికల్ మూవీ హరిహర వీరమల్లు నుండి అదిరిపోయే అప్‌డేట్‌ను ఇచ్చారు ఆ చిత్ర నిర్మాతలు. త్వరలో ఈ మూవీకి సంబంధించిన సోషల్ ప్రోమోను రిలీజ్ చేయబోతున్నామని, ఈ ప్రోమో ప్రేక్షకులను ఎంతో ఉత్కంఠకు గురి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం 'హరిహర వీరమల్లు' చిత్రం హై ఎండ్ వీఎఫ్ఎక్స్ పనులు జరుపు కుంటోంది. ఇరాన్, కెనడా, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లో అంతర్జాతీయ నిపుణులు 'హరిహర వీరమల్లు' గ్రాఫిక్స్ పనుల్లో పాలుపంచు కుంటున్నారు. అద్భుతమైన గ్రాఫిక్స్ నైపుణ్యానికి నిదర్శనంలా, ప్రేక్షకుల ఊహకు అందని రీతిలో సన్నివేశాలను గ్రాఫిక్స్ తో మిళితం చేసి సరికొత్త థ్రిల్ ను అందిస్తామని చిత్రబృందం ప్రకటించింది. త్వరలోనే స్పెషల్ ప్రోమో తీసుకువస్తామని, ఆడియన్స్ విపరీతమైన ఉద్విగ్నతకు గురికావడం ఖాయమని పేర్కొంది. మెగాసూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఏఎం రత్నం సమర్పణలో ఏ.దయాకర్‌రావు నిర్మాతగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై పవన్ అభిమాను ల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో పవన్ కల్యాణ్ ఓ శక్తిమంతమైన బందిపోటు పాత్ర పోషిస్తున్నారు.

# నా సామిరంగ స్ట్రీమింగ్ ఎప్పుడంటే..?



నాగార్జున ప్రధాన పాత్రలో నటించిన నా సామిరంగా మూవీ 'డిస్నీ ప్లస్ హాట్ స్టార్' లో ప్రేక్షకులను పలకరించనుంది. ఈ నెల 17వ తేదీన ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నారు. ఆషిక రంగనాథ్ కథానాయికగా నటించిన ఈ సినిమాలో, అల్లరి నరేశ్ .. రాజ్ తరుణ్ ముఖ్యమైన పాత్రలను పోషించారు. ఈ సినిమాతో విలన్ గా షబ్బీర్ టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. గ్రామీణ నేపథ్యంలో నడిచే కథ ఇది. అక్కడి సందళ్లు .. సంబరాలతో పాటు, రౌడీయిజాలు .. రాజకీయాలు కూడా ఈ కథలో కనిపిస్తాయి. కామెడీ టచ్ తో కూడిన రొమాన్స్ ఈ సినిమాకి ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది. కీరవాణి సంగీతం ఈ సినిమా విజయంలో ప్రధానమైన పాత్రను పోషించింది. ఓటీటీ వైపు నుంచి ఈ సినిమాకి మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉంది. కొరియోగ్రఫర్ గా పేరు తెచ్చుకున్న విజయ్ బిన్నీ ఈ సినిమాకి దర్శకత్వం వహించాడు. శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ సినిమా, సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14వ తేదీన థియేటర్లకు వచ్చింది. పండుగకి సంబంధించిన కంటెంట్ తో వచ్చిన ఈ సినిమా, మంచి వసూళ్లను రాబట్టింది.

# మూడు రోజుల పెళ్లి



రకుల్ ప్రీత్ సింగ్ త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నారు. నటుడు, నిర్మాత జాకీ భగ్నానిని ఆమె వివాహం చేసుకోనున్నారు. ఫిబ్రవరి 21న వీరి వివాహం జరగనుంది. గోవా వేదికగా జరిగే ఈ వేడుకకు కుటుంబ సభ్యులు అతి కొద్దిమంది స్నేహితులు మాత్రమే ఈ వివాహానికి హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రకుల్-జాకీల వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రిక సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మూడు రోజుల పాటు వీరి పెళ్లి జరగనుందని సమాచారం. రోజుకొక డిజైనర్ డిజైన చేసిన దుస్తుల్ని ఈ జంట ధరించనున్నారు. సబ్యసాచి, తరుణ్ తహిల్యానీ, మనీష్ మల్హోత్రా పెళ్లి దుస్తులను డిజైన్ చేశారు. మొదటి రకుల్ పెళ్లి మిడిల్ ఈస్ట్‌లో ప్లాన్ చేశారు. కొన్ని కారణాల చేత గోవాకు షిఫ్ట్ చేశారు. బీటౌన్ నిర్మాత, నటుడు జాకీ భగ్నానీతో రిలేషన్ లో ఉన్నానంటూ 2021లోనే రకుల్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఐపిఎల్ కాదు ముందు రంజీ టోర్నీలో ఆడండి

## ఆ ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్




ముంబయి: కొంతమంది భారత్ ఆటగాళ్లపై బీసీసీఐ అసంతృప్తిగా ఉందట. గాయాల కారణంగా, ఫామ్ కోల్పోవడం కారణంగా భారత జట్టుకు దూరమైన ఆటగాళ్లు బీసీసీఐ ఆదేశాలు పాటించడం లేదట. వీరందర్నీ రంజీల్లో ఆడి సత్తా నిరూపించుకోవాలని బీసీసీఐ ఆదేశిం చింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కంటే ముందు దేశీయ రంజీ ట్రోఫీకి ప్రాధా న్యత ఇవ్వాలని ఆటగాళ్లకు బీసీసీఐ సూచించిందట. రంజీ ట్రోఫీ పాల్గొనడా నికి బదులు ఐపీఎల్ 2024 కోసం సిద్ధమవుతున్న ఇషాన్ కిషన్‌తో సహా కొంతమంది ఆటగాళ్లను బీసీసీఐ పరో క్షంగా హెచ్చరించిందని సమాచారం. "రాబోయే రోజుల్లో జాతీయ జట్టులో లేని ఆటగాళ్లంతా రంజీ ట్రోఫీలో తమ తమ రాష్ట్ర జట్టు తరపున ఆడాలని బీసీసీఐ తెలియచేసింది. గాయాల బారిన పడి ఎన్సీఏలో కోలుకుంటున్న ఆటగాళ్లకు మాత్రమే బీసీసీఐ ఆదేశాల నుంచి మిన హాయింపు ఉంది. మిగతా వారంతా ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీలో ఆడాల్సిందే" అని పలు నివేదికలు తెలి పాయి. పేర్లు స్పష్టంగా చెప్పక పోయిన ప్పటికీ జనవరి నుంచే ఐపీఎల్ మూడ్‌లో ఉన్న ఆటగాళ్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. ముఖ్యంగా ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా విషయంలో బీసీసీఐ అసంతృప్తితో ఉందని సమచారం. వారిని రంజీ క్రికెట్‌లో ఆడాలని బీసీసీఐ సూచించింది. కానీ వారు మాత్రం రంజీలను పక్కన పెట్టి ఇప్పటి నుంచే ఐపీఎల్‌కు సిద్ధమవుతున్నారు. హార్దిక్ పాండ్యా, ఇషాన్ కిషన్ ఐపీఎల్ కోసమే బరోడాలో శిక్షణ తీసుకుంటున్నారు. గత సౌతాఫ్రికా పర్యటన నుంచి అర్థాంతరంగా తప్పుకున్న ఇషాన్ కిషన్ ఇంగ్లండ్‌తో సిరీస్‌లో కూడా ఆడడం లేదు. అసలు కిషన్ ఎందుకు ఆడడం లేదో ఇప్పటికీ స్పష్టత లేదు. మొత్తంగా వారు సాంప్రదాయ రంజీల కంటే లాభదాయమైన టీ20 లీగ్‌కే ప్రాధాన్యత ఇవ్వడం పలు చర్చలకు తావిస్తోంది. కాగా ఆటగాళ్లు రంజీల్లో ఆడడం ద్వారా మంచి ఫిట్‌నెస్ లభించడంతోపాటు ఐపీఎల్‌లోనూ సత్తా చాటగలరని విశ్లేషకులు అంటున్నారు.

# మూడో టెస్ట్ తుది జట్టులో కెఎస్ భరత్‌కు నో ఛాన్స్




రాజ్ కోట: రాజ్ కోట్ వేదికగా జరగనున్న మూడో టెస్ట్‌లో ఆంధ్రా ఆటగాడు కెఎస్ భరత్‌కు అవకాశం లభించే పరిస్థితి కనిపించడం లేదు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండు టెస్టుల్లో చెరొక విజయం సాధించారు. కాగా మూడో టెస్ట్‌పై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో తుది జట్టు ఎంపిక ఎలా ఉంటుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

బ్యాటింగ్‌లో విఫలమవతున్న వికెట్ కీపర్ కేఎస్ భరత్‌ను తప్పించి యువ ఆటగాడు ధ్రువ్ జురెల్‌ను తీసుకునే అవకాశం ఉంది. మొదటి టెస్టులో కాస్త పోరాటపటిమ చూపిన భరత్, సొంత మైదానం వైజాగ్‌లో మాత్రం తేలిపోయా డు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ విఫలం కావడం మేనేజ్‌మెంట్‌ను నిరుత్సాహానికి గురి చేసింది. దీంతో అతడిని పక్కన పెట్టేందుకు ఓ నిర్ణయానికొచ్చినట్లు క్రీడా వర్గాల సమాచారం.

రెండో టెస్టులో సెంచరీ చేసిన గిల్ వేటు నుంచి బయటపడ్డాడు. పెద్దగా ఆకట్టుకోని రజత్‌కూ మరో అవకాశం ఇవ్వనున్నారు. ఒకవేళ కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా ఫిట్‌నెస్ నిరూపించుకోకపోతే మాత్రం సర్ఫరాజ్, కుల్‌దీప్ తుది జట్టులోకి వస్తారు. భారత క్రికెట్‌కు సేవలు అందించినందుకు సొంత మైదానం రాజ్‌కోట్ వేదికగా జరగనున్న మూడో టెస్టు సందర్భంగా జడేజా, పుజారాకు బీసీసీఐ సన్మానం చేయనుంది. భారత్ తుది జట్టు (అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల, రజత్ పటీదార్, కేఎల్ రాహుల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (ఫిట్‌నెస్ సాధిస్తే, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, బుమ్రా, సిరాజ్/ముకేశ్

# కోహ్లీ ఆడకపోవడం అవమానకరం: స్టువర్ట్ బ్రాడ్



లండన్: భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ మొత్తానికి దూరమవ్వడంతో మాజీ క్రికెటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్, కోహ్లీల సమరాన్ని మిస్ అవుతున్నామని కొందరు నిట్టూరుస్తున్నారు. రాజ్‌కోట్ టెస్టుకు ముందు ఇంగ్లండ్ లెజెండరీ పేసర్ స్టువార్ట్ బ్రాడ్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. కోహ్లీ ఆడకపోవడం అనేది టెస్టు క్రికెట్‌కు ఎంతో అవమానకరం అని బ్రాడ్ వెల్లడించాడు. 'టీమిండియా ఒక ఛాంపియన్ ప్లేయర్‌ను మిస్ అవుతోంది. కోహ్లీ ఆడక పోవడం టెస్టు ఫార్మాట్‌కు పెద్ద అవమానం లాంటిది. అతడొక గొప్ప ఆటగాడు. ఆట పట్ల విరాట్ అంకితభావం, మైదానంలో చిరుతను తలపించే అతడి దూకుడు అందరికీ ఇష్టమే. అయితే.. కొన్నిసార్లు వ్యక్తిగత కారణాలు ఎంతటి ప్లేయర్‌ను అయినా ఆటకు దూరం చేస్తాయి. కోహ్లీ ఆడకపోవడం అనేది యువ ఆటగాళ్లకు మంచి ఛాన్స్. భారత బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా ఉంది. కొందరు కుర్రాళ్లు ఎక్కువ కాలం జట్టుకు సేవలందిస్తారు' అని బ్రాడ్ తెలిపాడు. అంతేకాదు భారత పర్యటనలోనూ బజ్‌బాల్ విజయవంతమైందని ఈ మాజీ పేసర్ అన్నాడు. 'ఈమధ్య కాలంలో బెన్ స్టోక్స్ బృందం చేసిన అద్భుతాల్లో ఉప్పల్ టెస్టువిజయం ఒకటి. అంతకుముందు ఇంగ్లండ్ 3-0తో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌ను మేము ఓడించాం. మొత్తంగా చూస్తే.. బజ్‌బాల్ సక్సెస్ అయినట్టే' అని బ్రాడ్ వెల్లడించాడు

# బలపరీక్ష నెగ్గిన నితీష్ కుమార్



పాట్నా: బీహార్ అసెంబ్లీ బలపరీక్షలో నితీష్ కుమార్ నెగ్గారు. నితీష్ కుమార్‌కు మద్దతుగా 129 మంది శాసనసభ్యులు ఓటు వేశారు. అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 122 సీట్స్ కావాలి. అయితే, నితీష్ వర్గం కుట్ర చేస్తుందని ఆరోపిస్తూ విపక్ష పార్టీలు సభ నుంచి వాకౌట్ చేశాయి. సభలో ఉన్న 129 మంది సభ్యులు నితీష్‌కు మద్దతుగా ఓటు వేశారు. దీంతో అవిశ్వాస తీర్మానంలో నితీష్ సర్కార్ నెగ్గింది. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీష్ కుమార్.. ఇంతకాలం కలిసి ఉన్న మహాఘట్‌బంధన్‌కు గుడ్ బై చెప్పి ఎన్డీయే కూటమిలో చేరిన విషయం తెలిసిందే. బీజేపీ సపోర్ట్‌తో బీహార్ ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు నితీష్ కుమార్. ఈ క్రమంలో సోమవారం నాడు బీహార్ అసెంబ్లీలో బల పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అందరూ అనుకున్నట్లుగానే నితీష్ కుమార్ నెగ్గారు. నితీష్‌కు సపోర్ట్‌గా 129 మంది ఎమ్మెల్యేలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ముందుగా వాయిస్ ఓటింగ్ నిర్వహించారు.. ఆ తరువాత వారి ఓట్లను లెక్కించారు. ఈ ఓటింగ్‌లో నితీష్ సర్కార్ నెగ్గినట్లు అసెంబ్లీ స్పీకర్ ప్రకటించారు.

**నితీష్‌కు అనుకూలంగా ఆర్జేడీ ఎమ్మెల్యేల ఓటింగ్..**

కాగా, నితీష్ కుమార్‌కు అనుకూలంగా ఐదుగురు ఆర్జేడీ ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ఆర్జేడీ జారీ చేసిన విప్‌ను ధిక్కరించి మరీ నితీష్ కుమార్‌కు అనుకూలంగా ఓటు వేశారు ఆ పార్టీ ఎమ్మెల్యేలు. దీంతో అధికారపక్షం తమ ఎమ్మెల్యేలను బలవంతంగా లొంగదీసుకుందని ఆరోపిస్తూ ఆర్జేడీ, కాంగ్రెస్ సహా విపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

**కొత్త స్పీకర్‌గా నంద కిషోర్ యాదవ్**

అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా బీజేపీ నేత, మాజీ మంత్రి నంద కిషోర్ యాదవ్ పేరును ఖరారు చేశారు. ఈనెల 13వ తేదీన ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు.

నితీష్ కుమార్ బలపరీక్షకు ముందు గత సర్కార్‌లో స్పీకర్‌గా ఉన్న ఆర్జేడీకి చెందిన స్పీకర్ అవధ్ బిహారీ చౌదరిపై అధికార పక్షం సోమవారంనాడు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. తొలుత మహాఘట్‌బంధన్‌కు నితీష్ ఉద్వాసన చెప్పి బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేతో కలిసి ఇటీవల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో చౌదరిని స్పీకర్ పదవి నుంచి తప్పుకోవాలని ఎన్డీయే కోరింది. ఆయన నిరాకరించడంతో అసెంబ్లీలో చౌదరిపై అధికార పక్షం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. తీర్మానానికి అనుకూలంగా 125 ఓట్లు, వ్యతిరేకంగా 112 ఓట్లు పడటంతో స్పీకర్‌కు ఉద్వాసన పలికారు. దీంతో కొత్త స్పీకర్ నియామకానికి మార్గం సుగమమైంది. కీలకమైన స్పీకర్ పదవిని బీజేపీ దక్కించుకోవడం విశేషం.



## యూపీఐ సేవలు ప్రారంభించిన ముగ్గురు ప్రధానులు..!



ఢిల్లీ : భారత, శ్రీలంక, మారిషస్ దేశాలకు చెందిన ముగ్గురు ప్రధానులు యూపీఐ సేవలు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభించారు. ప్రధానులు నరేంద్ర మోదీ, రణిల్ విక్రమసింఘే, ప్రవింద్ జుగ్నాథ్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రారంభించారు. గత ఏడాది జూలైలో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే భారత పర్యటన సందర్భంగా శ్రీలంకలో యూపీఐ సేవలకు సంబంధించి ఒప్పందంపై సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రెండుదేశాల్లో యూపీఐ సేవలను ప్రారంభించిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతంలోని మూడు దేశాలకు ఇది ప్రత్యేకమైన రోజు అని పేర్కొన్నారు.

నేడు మనం మన చారిత్రక సంబంధాలను ఆధునిక డిజిటల్ మార్గంలో అనుసంధానిస్తున్నామని.. ప్రజలకిచ్చిన అభివృద్ధి వాగ్దానాలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఫిన్‌టెక్ కనెక్టివిటీ క్రాస్ బోర్డర్ లావాదేవీల్లో సహాయం చేయడమే కాకుండా సరిహద్దుల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ భారతదేశంలో పెద్ద మార్పును తీసుకువచ్చిందని. పల్లెల్లో చిన్న వ్యాపారులు సైతం డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారని, ఇందులో సౌలభ్యంతో పాటు వేగం కూడా ఉంటుందన్నారు. 'నైబర్‌హుడ్ ఫస్ట్' అనేది భారతదేశ విధానమన్నారు. మారిషస్‌లో యూపీఐ సేవల ప్రారంభంపై ఆ దేశ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ హర్షం వ్యక్తం చేశారు.

రూపేకార్డ్‌ను జాతీయ చెల్లింపుల స్విచ్‌తో కోబ్రాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మారిషస్‌లో దేశీయ కార్డ్‌గా పరిగణించబడుతుందన్నారు. భారత్-మారిషస్ సాంస్కృతిక, వాణిజ్యంతో సంబంధాలను పంచుకుంటున్నాయన్నారు. ఇది శతాబ్దాలుగా ఉందని.. దాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నామన్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే మాట్లాడుతూ రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధానికి అభినందనలు తెలిపారు. యూపీఐ సేవల ప్రారంభంతో రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను ప్రతిబింబిస్తుందన్నారు.

వేల సంవత్సరాల నుంచి రెండు దేశాల మధ్య చెల్లింపులు జరుగుతున్నాయని.. అయితే అప్పట్లో సెంట్రల్ బ్యాంక్ లేదన్నారు. నేడు మనం టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. భారతీయ పర్యాటకులు శ్రీలంకను సందర్శిస్తున్నందున.. యూపీఐని ఉపయోగించవచ్చన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 2న యూపీఐ సేవలు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని ఐకానిక్ ఈఫిల్ టవర్‌లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత పర్యటన సందర్భంలో జైపూర్‌లో యూపీఐ చెల్లింపులు చేశారు. సింగపూర్, యూఏఈతో సహా ఇతర దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించడంలో భారతదేశ యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ (యూపీఐ) ముఖ్యమైన పోషిస్తున్నది.

## రామ్‌లల్లాను దర్శించుకున్న ఢిల్లీ, పంజాబ్ సీఎంలు



అయోధ్య : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సింగ్ కుటుంబ సమేతంగా అయోధ్య శ్రీరాముడిని దర్శించుకున్నారు. తల్లితండ్రులు, భార్యతో కలిసి కొత్తగా కొలువైన రామ్‌లల్లాను దర్శించుకున్నట్లు కేజ్రీవాల్ తన ట్వీట్‌లో తెలిపారు. ఇవాళ అయోధ్యకు చేరుకున్న రాముడి దివ్యదర్శనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ కూడా తన కుటుంబంతో రాముడిని దర్శించుకున్నట్లు కేజ్రీ తెలిపారు. దర్శనం తర్వాత కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. చెప్పలేనటువంటి అనుభూతికి లోనైనట్లు ఆయన వెల్లడించారు. మనస్సు ప్రశాంతంగా మారినట్లు చెప్పారు. ప్రతి రోజూ లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారిలో ఉన్న ప్రేమ, భక్తిని చూస్తుంటే మనస్సుకు సంతోషం వేస్తోందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రామ్‌లల్లాను ప్రార్థించినట్లు కేజ్రీ తెలిపారు.

## జమ్మూకశ్మీర్ మాజీ సీఎంకి ఈడీ సమన్లు



న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసులో జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్య మంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజా సమన్లు జారీ చేసింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) నిధుల దుర్వినియోగానికి సంబంధిం చిన పాత కేసులో శ్రీనగర్ లోని ఈడీ కార్యాలయం ముందు మంగళవారంనాడు హాజరుకావాలని కోరింది. 86 ఏళ్ల ఫరూక్ అబ్దుల్లాను జనవరి 11న తమ ముందు హాజరుకావాలని ఇటీవల ఈడీ సమన్లు జారీచేసినప్పటికీ ఆయన ఆరోగ్య కారణాల రీత్యా హాజరుకాలేదు. జేకేసీఏ ఆఫీసు బేరర్లతో సహా వివిధ వ్యక్తుల బ్యాంకు అకౌంట్లకు అక్రమంగా నిధులను మళ్లించారని సీబీఐ ఆరోపిస్తోంది. సీబీఐ ఛార్జిషీటు ఆధారంగా 2022లో ఫరూక్ అబ్దుల్లాపై ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

# ఏఐ బేస్డ్ నకిలీ రోబో కాల్స్‌పై అమెరికా నిషేధం..

అమెరికా : అగ్రరాజ్యం అయినా అమెరికాలో 'డీప్ ఫేక్' ప్రభావం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పైనే పడింది. ఆయన వాయిస్'ను అనుకరిస్తూ కొందరు మోసగాళ్లు ఆర్టిఫిషియల్ బేస్డ్ ఫోన్ కాల్స్ సృష్టించి తప్పుడు ప్రచారం ప్రారంభించారు. దీంతో అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. 'ఏఐ ఆధారిత వాయిస్ రోబో కాల్స్'పై నిషేధాజ్ఞలు విధించినట్లు అమెరికా ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ తెలిపింది.

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో కొందరు నేరగాళ్లు ఫేక్ వాయిస్ రోబో కాల్స్ సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం, ప్రముఖుల వాయిస్ ఇమిటేట్ చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఆడియో, వీడియో కాల్స్ సృష్టించినా ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో ఈ నకిలీ వాయిస్ రోబో కాల్స్ గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్రస్తుతం దేశాధ్యక్ష ఎన్నికల సీజన్‌లో ఈ తరహా ఫేక్ రోబో కాల్స్ కొత్త ముప్పుకు దారి తీస్తున్నాయి' అని ఎఫ్సీసీ కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ చెప్పారు.

దీంతో తక్షణం ఏఐ బేస్డ్ రోబోకాల్స్ ను బ్యాన్ చేస్తున్నట్లు ఎఫ్సీసీ



కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. ఈ ఫేక్ వాయిస్ రోబోకాల్స్ సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల న్యూ హ్యాంప్ షైర్ లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నిక విషయంలో బైడెన్ ను అనుకరిస్తూ నకిలీ రోబో కాల్స్ వచ్చాయి. దేశాధ్యక్ష ఎన్నికల్లో తనకు ఓటేయొద్దని ఆ కాల్స్ లో చెప్పినట్లు కలకలం చెలరేగింది. ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.

## రాఫా నగరంపై ఇజ్రాయిల్ భీకర దాడి..

### - 67 మంది పాలస్తీనియన్ల మృతి

గాజా: దక్షిణ గాజా నగరమైన రాఫాపై ఇజ్రాయిల్ దళాలు మెరుపు దాడి చేశాయి. మళ్లీ ఇజ్రాయిల్, హమాస్ మధ్య వార్ విధ్వంసకరంగా మారింది. ఆ వైమానిక అటాక్‌లో పాలస్తీనియన్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మెరుపు దాడి వల్ల రఫాలో సుమారు 67 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు హమాస్ ఆరోగ్యశాఖ తెలిపింది. రఫా నగరంలో దాదాపు 15 లక్షల మంది శరణార్థులుగా ఉన్నట్లు తెలుస్తోంది. రఫాలో ఉన్న ఇద్దరు బంధీలను రక్షించినట్లు ఇజ్రాయిల్ చెప్పింది. ఆ నగరం మధ్యలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఉన్న వృద్ధులను కాపాడారు. రఫాపై అటాక్ చేయాలన్న ప్లాన్‌ను అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించినా ఇజ్రాయిల్ మాత్రం అనుకున్నట్లే చేసింది.

గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన గాజాపై హమాస్ అటాక్ చేసిన తర్వాత ఇజ్రాయిల్ ప్రతిదాడులు మొదలుపెట్టింది. అక్టోబర్ 7 అటాక్‌లో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 253 మందిని హైజాక్ చేశారు. ఇజ్రాయిల్ దాడుల్లో సుమారు 28వేల మంది పాలస్తీనియన్లు మృతిచెందినట్లు హమాస్ ఆరోగ్యశాఖ పేర్కొన్నది.



For you | Trending | News | Sports | Entertainm

## India trends

1 · Politics · Trending
**#BabuSuper6**
31K posts

2 · Trending
**#GCA2024**

3 · Politics · Trending
**#BiharFloorTest**
118K posts

4 · Only on X · Trending
**#EkNayiMuskaan**
1,833 posts

5 · Politics · Trending
**#AshokChavan**
5,691 posts

## దేశ వ్యాప్తంగా ట్విట్టర్ లో 1 వ స్థానంలో ట్రెండ్ అవుతున్న #BabuSuper6 హ్యాష్ ట్యాగ్

బాబు సూపర్ 6

**1**
యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి

**2**
స్కూలుకి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000

**3**
ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం

**4**
ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు

**5**
ప్రతి స్త్రీకి నెలకు రూ.1,500

**6**
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం